# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు



16లో.. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 29, నవంబర్ 2024 16 పేజీలు




# సమీపిస్తున్న మేడారం

2 లో..

తాడ్వాయి, ప్రభాతవార్త: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే జాతర మీనీ మేడారం సమీపిస్తుంది. మహా జాతర ముగిసినప్పటికీ భక్తుల తాకిడి తగ్గడం లేదు. పొరుగు రాష్ట్రాల నుండి వాహనాల్లో వచ్చి సందర్శిస్తున్నారు. ఇంకో ఆరు నెలలు ఉందనగానే భక్తుల రద్దీ పెరుగుతుంది. రోజులు గడిచిన విధంగా నెలలు గడిచి పోతున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12,13,14,15వ తేదీలలో మాగ శుద్ధ పౌర్ణమిని పురుష్కరించుకొని జాతర నిర్వహిస్తామని తేదీలను ముందుగానే పూజారులు ప్రకటించిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకొని శాశ్వత పనులను ముందుగా చేపట్టేందుకు వీలు కలుగుతుంది. అందుచేతనే పూజారుల సంఘం ఆలోచన చేసి తేదీలను ముందుగానే ప్రకటించింది.

- అధికారులలో మొదలైన హడావిడి కదలికలు
- ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ప్రయత్నాలు
- గద్దెల పనులు విస్తరణ దిశగా దేవాదయశాఖ
- రోజు రోజుకు పెరుగుతూ కిటకిటలాడుతున్న మేడారం
- జాతరను విజయవంతం చేయాలని పూజారుల సంఘం విజ్ఞప్తి






2 లో..

# వ్యవసాయ రంగంలో నూతనోద్యాయం..

హన్మకొండబ్యూరో,ప్రభాత వార్త : వ్యవసాయం దండగ ,వ్యవసాయం సాగు చేసిన రైతు అర్ధ ఆకలితో పస్తులుంటూ కుటుంబ పోషణ బారమై అప్పటి రోజులు... వరి పంట పందించాలంటే దుక్కి దున్ని వరి నాటి నుండి మొదలు రైతు పడే కష్టాలు అంతా ఇంతా కాదు. ఎడ్లతో దుక్కి దున్ని, నాటు వేసి పురుగు మందు చల్లి ,కలుపు తీసి , సమయానికి పంటకు నీరు పెట్టీ పంట చేతికి వచ్చే వరకు రైతు ప్రతి రోజు శ్రమిస్తాడు. వ్యవసాయం దండగ అని భయపడుతున్న రోజులు .అలాంటి రోజుల నుండి వ్యవసాయ రంగంలో నవీన విధానంతో డిజిటల్ వ్యవసాయంకు నాంది పలికారు మన అగ్రో ...

- యంత్రాలతో డిజిటల్ వ్యవసాయం...
- వ్యవసాయ రంగంలో నవీన విధానం..
- రైతు కూలీ లేకుండానే యంత్రాలతో నాట్లు..
- 600 మందితో నేరుగా రైతులకు అవగాహన..
- 10 వే లకు పైగా గ్రామ, గ్రామాన వాలంటీర్లు...
- అన్ని వ్యవసాయ పని ముట్లు ఒక్క చోటనే...
- ఫారిన్ ఉద్యోగం వదిలి రైతు సేవలో...




16లో..

# విద్యార్థులు భావిభారత శాస్త్రజ్ఞులుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదపడుతాయి

డీఈవో మామిడి జ్ఞానేశ్వర్

# వరంగల్ జిల్లా పరిషత్‌లో ఏసీబీ దాడి

రూ.5వేలు తీసుకుంటూ అడ్డంగా దొరికిన ఏఈ

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త : వరంగల్ జిల్లా పరిషత్‌లో గురువారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు జరిపగా ఏఈ రూ.5వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంఘటన చర్చనీయాంశం అయ్యింది. వివరాలలోకి వెళితే ...



2లో..

# అపరిశుభ్రతకు కేరాఫ్ రేగొండ

- మండల కేంద్రంలో ఎక్కడ చెత్త అక్కడే
- వెలగని వీధి దీపాలు, ఐమాక్స్ లైట్లు
- గడిపల్లి హైస్కూల్ వద్ద చెత్త డంపు చేయొద్దు అంటున్న గ్రామస్తులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి




8లో..

# వ్యవసాయ రంగంలో నూతన నోద్యాయం..





మొదటిపేజీ తరువాయి

అధినేత పశికంటి రమేష్. 600మందితో నే రుగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. 10వేల కు పైగా గ్రామ గ్రామాన వాలంటీర్లు ఏర్పాటు చేసి రైతులకు నవీన వ్యవసాయం పై విశ్లేషిస్తున్నారు.అన్ని వ్యవసాయ పని ముట్లు ఒక్క చోట ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులో ఉంచారు. రైతులకు సేవ చేయాలని అందరికి ఉంటుంది కానీ కొందరు మాత్రమే అన్ని అధిగమించి ఆ కార్యాన్ని పూర్తి చేస్తారు ఆ కోవకు చెందిన వారే మన అగ్రిటెక్ సిఈఓ పాషికంటి రమేష్ ఒక మారుమూల గ్రామంలో పుట్టి పెరిగిన రమేష్ ఉన్నత విద్యను అభ్యసించి లండన్ లో స్థిరపడ్డారు మంచి జీతం,సంతోషంగా సాగుతున్న జీవితం అయినా ఆయనేందుకో తృప్తి చెందలేదు దేశం కానీ దేశం వచ్చినా కూడా స్వదేశం మీద మక్కువతో ఉన్న ఊరు కన్నతల్లిలాంటిదని నమ్మిన తాను పుట్టిన గడ్డకు ఏదైనా చేయాలని బలంగా నిశ్చయించుకున్నారు తాను ఒక రైతు బిడ్డగా దుక్కి దున్ని విత్తనం వేసి ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు ఎందుకు నష్టపోతున్నారు, వ్యవసాయం చేసే రైతు ఉరికొయ్యలకు వేలాడే పరిస్థితులు ఎందుకు వస్తున్నాయి,రైతు ఎందుకు అప్పులపాలవుతున్నాడు అనే ఆవేదనతో పాషికంటి రమేష్ శోధించడం మొదలుపెట్టారు ఎందరో ప్రముఖులు మేధావులను కలిసి చర్చించారు ఎంతో మేదోమదనం తర్వాత రైతులు మూస పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్లనే లాభాలు రావడం లేదని గ్రహించి మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునీకరణ దిశగా సాగితేనే లాభాల బాట పట్టవచ్చని 2018లో లండన్ వదిలి స్వదేశం వచ్చారు వెనువెంటనే ఆధునిక వ్యవసాయంలో భాగంగా దుక్కి దున్నిన నాటి నుండి పంట చేతికొచ్చే అమ్ముకునే వరకు రైతులకు కావలసిన అన్ని రకాల పనిముట్లతో కూడిన ఓ యంత్ర ప్రపంచాన్ని వరంగల్ ఎనమాముల మార్కెట్ లో మన అగ్రిటెక్ పేరుతో నెలకొల్పి యావత్తు తెలంగాణను ఆశ్చర్యపరిచారు రమేష్ పాషికంటి. మన అగ్రిటెక్ నెలకొల్పిన నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా రైతులకు కావాల్సిన పనిముట్లను తక్కువ ధరలో అందిస్తు వారికి ఆధునిక వ్యవసాయంపై స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నారు. పాత పద్దతిలో వ్యవసాయం చేయడం వల్ల రైతులకు జరిగే కష్టనష్టాలు,ఆర్థిక భారంపై మన అగ్రిటెక్ సంస్థ సీఈవో పాషికంటి రమేష్ పదుల సంఖ్యలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయం దిశగా ముందడుగు వేయాలని తమ సహాయ సహకారాలు అందిస్తామని పలుమార్లు రైతులకు సభలు నిర్వహించి తెలియజేయడం జరిగింది ఆ సభలకు పెద్ద సంఖ్యలో హాజరై రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వాటి లోటుపాట్లు,వ్యయం తెలుసుకుని రైతుల మేలుకోసం పాషికంటి రమేష్ చేస్తున్న గొప్ప ప్రయత్నానికి రైతన్నలందరు అభినందనలు తెలిపారు అంతే కాకుండా ఎంతో మంది రాజకీయ నాయకులు,ప్రముఖులు మేధావులు సైతం రమేష్ రైతుల కోసం చేసిన ప్రయత్నాన్ని వ్యవసాయంలో ఆధునిక పరికరాలు అందించే విధానాన్ని చూసి శభాష్ అనకుండా ఉండలేకపోయారు రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా మన అగ్రిటెక్ సంస్థ వరంగల్ ఎనమాముల మార్కెట్ లో 365ల పాటు నిరంతరం సుమారు 150రకాల వ్యవసాయ పరికరాల ప్రదర్శన నిర్వహిస్తు రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందిస్తుండడం విశేషం రైతులకు మరింత విస్తృతంగా సేవలందించడానికి మండలానికి ఒక మన అగ్రిటెక్ బ్రాంచ్ని ఏర్పాటు చేశారు,గ్రామాల్లో వాలంటీర్లు ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయంలోని మెలకువలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులను వివరిస్తునే ఉన్నారు. మన అగ్రిటెక్ లో కొన్న ఏ యంత్రానికైనా టెక్నికల్ గా ఇబ్బంది తలెత్తినప్పుడు మా టెక్నిషియన్స్ అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా నిరంతరం పర్యవేక్షిస్తుంటారు ఇదిలా ఉండగా ప్రత్యక్షంగా 200వందల మందికి పరోక్షంగా 2500మందికి ఉపాధి కల్పిస్తున్నారు ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాలు ఇచ్చి ఉద్యోగార్థులకు బాసటగా నిలుస్తున్న ఏకైక సంస్థ మన అగ్రిటెక్.

### మన అగ్రిటెక్ సిఈఓ పాషికంటి రమేష్ మాటల్లో:



ఎండకు ఎండి వానకు తడిసి రోగమొచ్చిన నోప్పొచ్చిన రైతులు పడే కష్టం వెలకట్టలేనిది అలాంటి రైతు ఎంతో కష్టపడినా రైతు నష్టపోవడం,అప్పులపాలవ్వడం నన్ను బాధించింది అందుకే రైతులు బాగుండాలని పెట్టుబడిలో వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలి దృఢ నిశ్చయంతో ఆధునిక వ్యవసాయాన్ని రైతులకు మరింత దగ్గర తీసుకపోయే ప్రయత్నంలో మన అగ్రిటెక్ సంస్థను స్థాపించడం జరిగింది మన అగ్రిటెక్ లో రైతులకు అన్ని రకాల పనిముట్లను నాణ్యతలో ఎలాంటి రాజిలేకుండా తక్కువ ధరలో రైతులకు అందించడం జరుగుతుంది నేనెప్పుడూ రైతులకు అందించి పనిముట్లను వ్యాపారంగా భావించలేదు కేవలం రైతుల శ్రేయస్సు వారి అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న వారు బాగుంటే ప్రతి ఇల్లు బాగుంటుంది. రైతులకే కాదు మన అగ్రిటెక్ ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు,ఆశ్రమాలకు సహాయం అందించాం.వాటర్ ప్లాంట్ల ఏర్పాటు,రక్తదాన శిబిరాలు,ఎండకాలంలో మంచినీరు,మజ్జిగ వితరణ ఇలా మరెన్నో కార్యక్రమాలు నిరంతరాయంగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ చేస్తున్నాం ఇలానే ఆ దేవుని ఆశీస్సులు రైతన్నల బాగుకోసం నిరంతరం శ్రమిస్తునే ఉంటాం.









# సమీపిస్తున్న మినీ మేడారం



### అధికారులలో మొదలైన హడావిడి కదలికలు :

ఆయా శాఖల అధికారుల్లో హడావిడి మొదలైంది. ఒక వైపున ఐటిడిఏ మినీ జాతరపై గిరిజన సంఘాలు, అధికారులతో సమీక్ష నిర్వహించిన విషయం విధితమే. ఈ క్రమంలో పలు దపాళుగా మంత్రి సీతక్క మినీ మేడారంపై దృష్టి పె ట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణాలకు నిధులను మంజూరు చేస్తే పనులు కూడా నడుస్తున్నాయి. దీంతో అధికారుల్లో హడావిడి మొదలైనట్లు తె లుస్తుంది. అధికారుల్లో ప్రణాళికలు సిద్దం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు.

### గద్దెల పనులు విస్తరణ దిశగా దేవాదయశాఖ :

గద్దెల పనులు విస్తరణ దిశగా దేవాదయశాఖ అధికారులు సిద్దమవుతున్నట్లు తెలిసింది. ప్రణాళికలను ప్రభుత్వం దృష్టికి పంపిస్తూ కమిషనర్ సలహాలు, సూచనలు తీసుకుంటున్నట్లు సమాచారం. గద్దెలపై చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. మహా జాతరలోనే దేవాదయశాఖ సత్రాలను మరమ్మతు పనులను చేయించారు. కానీ గద్దెల ప్రాంతం, మరుగు దొడ్ల ఏరియా భక్తులు నీడనిచ్చే ఫైబర్ను నూతనంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. దేవాదయశాఖ అధికారులు చేపట్టబోయే పనులు ఏ విధంగా ఉంటాయనేది అధికారుల్లో కదలికలు మదలైనాయి.

### రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ :

మేడారంలో రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుంది. గతంలో కంటే ఈనెలలో భక్తుల సంఖ్య వేలల్లో పెరిగింది. ఛత్తీష్ఘడ్, జార్ఖాండ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, వరిస్సా, ఆంధ్రా ప్రాంతాల నుండి వాహనాల్లో తరలి వస్తున్నారు . సాయంత్రం వచ్చి విడిడి గృహాల్లో వంటా వార్పు చేసుకొని దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ క్రమంలో వాహనాలతో రోడ్లన్నీ కిటకిటలాడుతున్నాయి. జంపన్నవాగు నుండి గద్దెలు, చిలకలగుట్ట రోడ్డంతా భక్తులలతో కిటకిటలాడుతుంది ఆదివారం అయితే ఇసుక వేస్తే రాలని విధంగా భక్తులు ఉంటున్నారు. భక్తులను చూస్తే మినీ మేడారం వచ్చినట్లుగా ఉంటుంది.

# వరంగల్ జిల్లా పరిషత్‌లో ఏసీబీ దాడి

మొదటిపేజీ తరువాయి



కాంట్రాక్ట్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారిగూడెంకు చెందిన మాజీ సర్పంచ్ సతీష్ను డబ్బులు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయగా .. ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి పకడ్భందీ ప్రణాళిక రూపొందించారు. దీంతో మాజీ సర్పంచ్ సతీష్ హరిత కాకతీయ హోటల్‌లో లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు వెంటనే ఏఈ కార్తీక్‌ను పట్టుకుని జిల్లా పరిషత్ కార్యాలయంకు తరలించి విచారిస్తున్నారు.

# ఘనంగా చెకుముకి సంబరాలు

**-జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలదే పైచేయి**

**-డిఈవో రవీందర్‌రెడ్డి**

*మహబూబాబాద్ రూరల్,నవంబర్28,(ప్రభాతవార్త):*



చెకుముకి జిల్లాస్థాయి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక ఆర్.సి కన్వెన్షన్ హాల్లో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సాహితి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భావి శాస్త్రవేత్తగా ఎదగాలని అన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్ పత్రాలను అందజేశారు. జిల్లాలో 28వేల మంది విద్యార్థులు పాల్గొని పరీక్ష వ్రాయడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాఠశాలలో, మండలాల్లో ఎంపికై జిల్లాస్థాయికి రావడం కార్పోరేట్‌స్థాయిలో ఈ పరీక్షలను నిర్వహించడం విద్యార్థులకు శాస్త్రసాంకేతిక రంగాల పట్ల శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో జెవివి చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం నీట్ విశ్రాంత అచార్యులు ప్రొఫెసర్ రాంచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర కల్చరల్ కార్యదర్శి లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ చెకుముకి కార్యక్రమాలు కార్పోరేట్‌స్థాయిలో నిర్వహించడం రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా ముందంజలో ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. శాస్త్రీయ సాంకేతిక రంగాల పట్ల శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించుకోని భావితరాలకు ఉపయోగపడాలన్నారు. అనంతరం క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులను ఆలోచింపజేశారు. అదేవిధంగా మూఢనమ్మకాలను నమ్మోద్దంటూ చేసిన నాటకం ఆలోచింపజేసింది. చెకుముకి పరీక్షల్లో జిల్లాలో దాదాపు 28వేల మంది పాల్గొనగా ప్రతి మండలం నుండి ఒక పాఠశాల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొనగా 8పాఠశాలల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందన్నారు. క్విజ్ పోటీల్లో నాలుగు పాఠశాలల విద్యార్థులను ఎంపిక చేయడం ఆ నాలుగు పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర చెకుముకి కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని చెకుముకి నిర్వహణ కమిటీ కన్వీనర్ ఆవుదూర్తి సురేష్ తెలిపారు. ప్రభుత్వ తెలుగుమీడియం ముల్కలపల్లి, ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం చిట్యాల, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ దంతాలపల్లి, ప్రైవేట్ పాఠశాల వివేకవర్ధని కేసముద్రంలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెహ్రూ, జెవివి రాష్ట్ర బాధ్యులు టి.బ్రహ్మం, మంగపతిరావు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఉమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు మైస నాగయ్య, కల్చరల్ ఇంచార్జ్ జంపాల యకయ్య, చక్రధర్, వివిధ మండలాల బాధ్యులు సునిత, సునిత, యాకాంతం, యాకయ్య, విజయరాజ్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

*మల్హర్ రావు, నవంబర్ 27, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు కొయ్యూరు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి విజయ దేవి. కొయ్యూరు ఏఎస్ఐ హరి కేశవరావు తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బావి భారత పౌరులైన విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేపించారు. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

*కురవి,నవంబర్28,(ప్రభాతవార్త):*




నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని షీటీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పి చెన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున విద్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్‌టీచింగ్, గుడ్‌టచ్, బాడ్ టచ్‌లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు. షీటీం నెంబర్స్ 8712656935, 7901142009కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనంతరం కురవి ఎస్సై సతీష్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. మీకు ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి కానిస్టేబుల్ సుప్రజ వివరించారు. భరోసా యొక్క విధులు, ఫోక్సో చట్టాలపై భరోసా లాయర్ సాహిత్య వివరించారు. నాగార్జున విద్యాలయం కరస్పాడెంట్ రవి, సీనియర్ అధ్యాపక బృందం, షీటీం సిబ్బంది అరుణ, రమేష్, భరోసా స్టాఫ్ బేబి తదితరులు పాల్గొన్నారు.

## సర్వే కంప్యూటర్ నమోదును త్వరితగతిన పూర్తిచేయాలి

*దుగ్గొండి, నవంబర్ 28, ప్రభాతవార్త*



సమగ్ర ఇంటింటి సర్వే కంప్యూటర్ నమోదును త్వరగా పూర్తి చేయాలని జడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ నమోదును గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్లు తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. పూర్తి స్థాయిలో చేయాలన్నారు. కాగా మండలంలోని మల్లంపల్లి, కస్తూర్బా గాంధీ, బాలికల పాఠశాలలో భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం అందేవిధంగా చేయాలన్నారు. విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపిడివో డా.అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ప్రత్యేకాధికారి మంజులలు పాల్గొన్నారు.

## గొల్లకుర్మల హక్కుల సాధనకు సిద్ధం కావాలి

*చిన్నగూడూరు,నవంబర్28,(ప్రభాతవార్త):*



గొల్లకుర్మల హక్కుల సాధనకై ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని గొర్రెలు, మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు పయ్యావుల మల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం సంబంధిత డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కుర్మలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పశువైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం గొల్లకుర్మల సమస్యలు పరిష్కరించని యెడల డిసెంబర్ 9న ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తారి సోమన్న, గంగరాజు, యాకయ్య, వెంకన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు తమహక్కులను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*



బాలికలు తమహక్కుల గూర్చి తెలుసుకొని ఆహక్కులను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు నలమాస అరుణ అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినీలకు బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు సమాజంలో అమ్మాయిలను, అబ్బాయిలతో సమానంగా చూడాలని, బాలికలు నిత్యం పోషకాహారం తీసుకొని భవిష్యత్‌లో ఆరోగ్యంగా గొప్పగా ఎదగాలని సూచించారు. సమాజంలో ఎక్కడికి వెళ్ళినా ఆత్మస్థైర్యంతో మనోధైర్యంగా ముందుకు సాగాలని, కొత్తవారితో, ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌ల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని పిల్లల అక్రమ రవాణ తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు ఆపదలో ఉన్నా, ఆపద పొంచిఉన్నా హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, 1930 లకు కాల్‌చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, మహిళా సాధికారిత కేంద్రం సిబ్బంది సౌజనకయ, సంధ్యరాణి, విద్యార్థులు, తదితరులున్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో పనిచేయాలి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్28,(ప్రభాతవార్త):*



మహాత్మ జ్యోతిబా పూలే స్ఫూర్తితో ముందకు సాగాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బాలాష్టి రమేష్ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. పూలే తన సతీమణి సావిత్రిబాయిపూలేను ప్రోత్సహించి ఉపాధ్యాయునిగా మలిచి ఎంతోమంది బాలికలకు విద్యను అందించిన మహనీయులని అన్నారు. టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చంద శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, సోమ విష్ణువర్ధన్, రాచకొండ ఉపేందర్, శ్రీనివాస్, వీరయ్య, బిక్షపతి, రామలింగారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, నరేష్, సాయిరాం, సుధాకర్, చంద్రమౌళి, రఫిక్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

*చిన్నగూడూరు,నవంబర్28,(ప్రభాతవార్త):*

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించిన వ్యవసాయ కూలీలకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపు జరుపలేదని వ్యవసాయ ఉత్పత్తుల్లో కూలీల శ్రమ మూలమైందన్నారు. డిసెంబర్ 2వరకు నిర్వహించే ఆందోళనలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, పాపారావు, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం**

మల్హర్ రావు, నవంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కెజి బి వి ) గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో బియ్యం, నిత్యావసర వస్తువులను పరిశీలించారు. బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత పాటించాలని ఆదేశించారు. నాణ్యత లోపించిన వస్తువులను వాడరాదని సంబంధిత ఎస్ఓ (స్పెషల్



ఆఫీసర్)ను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి చర్చ నిర్వహించి, అల్పాహారం మరియు భోజన సదుపాయాల నాణ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం, భోజనం బావుంటుందా, సరిపోను పెడుతున్నారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమాధానికి సంతృప్తి చెందిన కలెక్టర్ భోజనం రుచిగా ఉందని ఎస్ఓను, వంట సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఆహార నాణ్యతను పాటించాలని స్పష్టంగా సూచించారు. చలికాలంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్ ఓ. ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేశారు కానీ మరమ్మతులు చేపించాల్సి ఉందని ఎస్ఓ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి కుమార్, ఎస్ ఓ మహేశ్వరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాస్ పరాక్ సర్వేను విజయవంతం చేయాలి

చిట్యాల. నవంబర్ 28 ప్రభాతవార్త :



డిసెంబరు 4న జరిగే న్యాస్ పరాక్ (పరక్ రాష్ట్రీయ సర్వేక్షన్ 2024) సర్వేను విజయవంతం చేయాలని న్యాస్ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.రమేష్, జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ కె. లక్ష్మణ్ కోరారు. చిట్యాల, మొగుళ్లపల్లి, రేగొండ, గోరికొత్తపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన సూపర్ వైజర్లు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఆయా మండలాల్లో ఎంపికైన పాఠశాలల్లో సర్వే విజయవంతం చేయడంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర కీలకమన్నారు. సర్వే సందర్భంగా విద్యార్థులు వందశాతం పాఠశాలలకు హాజర య్యేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓఎంఆర్ షీట్లలో జాగ్రత్తగా బబ్లింగ్ చేయించాలని సూచించారు. ఎంఈవో కోడెపాక రఘుపతి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 3, 6, 9 తరగతుల విద్యార్థుల విద్యా సామర్థ్యలను తెలుసుకునేందుకు న్యాస్ పరాక్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఆర్పీ రతన్ సింగ్ , ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

చిట్యాల, నవంబర్ 28 ప్రభాతవార్త :



రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థి మృతి చెందడంపై నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహ నం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ టౌన్ అధ్యక్షులు బుర్ర అభిజ్ఞ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అధికారుల నిర్లక్ష్యం వలన ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు అస్వస్థకు గుర వుతున్నారని, ఫుడ్ పాయిజ న్ వల్ల 9వ తరగతి విద్యార్థిని మృతి చెందడం బాధాకరమన్నారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు.ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి అన్ని ప్రభుత్వ వసతి గృహా లు, గురుకులాలలో నాణ్య మైన భోజనం అందించా లని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బుర్ర అవినాష్, అజ య్, రోహిత్, హరి కుమా ర్ , అజయ్, శివ, నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

భూపాలపల్లి రూరల్, నవంబర్ 28,ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై సుధాకర్ వెల్లడించారు బుధవారం రాత్రి అంబేద్కర్ కూడలి లో నడుచుకుంటూ వెళుతున్న భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీకి చెందిన రామస్వామి (65) అనే వ్యక్తి వెనకాలనే నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొంది దీంతో తలకు తీవ్ర గాయం కాగా ఆయన ముందు వంద పడకల ఆసుపత్రికి తరలించారు తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందాడు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ వెల్లడించారు. కాగా, మృతుడికి భార్య,ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు

## పారిశుద్ధ్య పనులను విరివిగా చేపట్టాలి

**డిఎల్ పిఓ వీరభద్రయ్య**

కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త



డివిజన్ లెవెల్ పంచాయతీ అధికారి వీర భద్రయ్య గ్రామ పంచాయతీ గంగారం కి సంబందించిన రికార్డులను గురువారం తనిఖీ చేశారు. అనంతరం పల్లె ప్రగతి పనులు పరిశీలించారు. పారిశుధ్య పనులు విరి విరిగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి బిరెల్లి కరుణాకర్ ను ఆదేశించారు.

## ధన్వాడ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త



స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ధన్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్ లను శంకరంపల్లి వాసి డాక్టర్ అంగజాల కిషోర్ సహకారముతో గురువారం అందచేశారు. ఈ కార్యక్రమములో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, స్వయంకృషి ఫౌండర్ కొట్టె సతీష్ మరియు శంకరపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని , విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలని, దేశాభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావాలని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయటంలో కృషిచేసిన స్వయంకృషి ఫౌండర్ కొట్టె సతీష్ మరియు వారి బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అడగగానే సహకారం అందివ్వటానికి ముందుకు వచ్చిన డాక్టర్ అంగజాల కిషోర్ కి స్వయంకృషి సభ్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో గ్రామస్తులు కొండ్రు శివ , బోడ శ్రీధర్ , చిటురి రాజేష్ , గొనె మహేష్ ,రాజునాయక్ ,రెడ్డిపల్లి రవి , విడిదినేని ప్రభుదేవా , ఆకుల చంటి , పాఠశాల స్టాఫ్ , స్వయంకృషి సభ్యులు హైమద్ ,శేఖర్ , రవి మరియు రాజశేఖర్ పాల్గొన్నారు.

## పశుగణన సర్వే ఆకస్మిక తనిఖీ

**కిసాన్ క్రెడిట్ కార్డు పై రివ్యూ**

మహాదేవపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త

జనాభా లెక్కల మాదిరిగానే పశు సంవర్ధక శాఖ పశు గణన కార్యక్రమాన్ని చేపడుతోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకం. మానవ జీవన శైలిలో శాస్త్ర సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ అధిక శాతం వ్యవసాయ అనుబంధ రంగంతో జీవనోపాధి పొందుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకోసారి పశువుల గణన చేపడుతోంది. దీనికి అనుగుణంగా 21వ అఖిల భారత పశు గణన ఈ నెల 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు మూడు నెలల పాటు ఈ కార్యక్రమం మండల పరిధిలో కొనసాగనుంది.లైవ్ స్టాక్ సెన్సస్ పేరిట ప్రత్యేక పోర్టల్, ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు చేయాలి. రెవెన్యూ గ్రామం యూనిట్‌గా సర్వే చేయడం జరుగుతుంది. మండలంలో 7 మంది ఎన్యుమరేటర్ల గుర్తించి వారి పని తీరును మండల పశువైద్య అధికారి పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. పశువైద్య అధికారులు, సిబ్బంది, గోపాల మిత్రలు క్షేత్రస్థాయిలో ప్రతి పాడి రైతు కుటుంబం వద్దకు వెళ్లి పశుగణన చేయాల్సి ఉంటుంది. పలు అంశాలపై ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. తెల్లజాతి పశువులు, నల్లజాతి పశువుల తోపాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్లు, ఇళ్ల పెంపుడు పశువులన్నింటి వివరాలు నమోదు చేస్తారు. ఆ రైతు పేరు, ఇంటి నంబర్, ఫోన్ నంబర్, పశువుల వివరాలతో పాటు వాటి వయస్సు ఇతరత్రా వివరాలను డిజిటలైజేష న్ ద్వారా పోర్టల్‌లో నమోదు చేస్తారు. మహాదేవ్ పూర్ మండలం లోని మహాదేవపూర్, అన్నారం, సూరారం గ్రామాలలో చేపడుతున్న పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. అసోద కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పశుగణనకు సంబంధించిన పోస్టర్లను స్థానిక పశువైద్యశాలలో ఆవిష్కరించడం జరిగింది. మండలంలో జరుగుతున్న పశు గణన సర్వే తో పశుసంపద డేటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. అలాగే పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ గణనతో పశువుల లెక్క పక్కాగా తేలనుంది. దీనిని ఆధారంగా చేసుకుని సంబం ధిత వ్యాక్సిన్లు, ప్రభుత్వ సబ్సిడీ దానా తదితర వాటిపై ప్రభుత్వాలు సులభంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని రైతులతో ముఖాముఖి నిర్వహించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డా.రాజబాబు గౌడ్, సిబ్బంది హరి నాయక్, కళ్యాణ్, నాగభూషణం మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.



# సమన్యాయంకోసం పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుపూలే

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :*

సమన్యాయంకోసం పోరాడిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుపూలే అని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ బీసీసెల్ సంచాలకులు డా.ఆకుతోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావుపూలే 134వ వర్ధంతి సందర్భంగా దూరవిద్య కేంద్రంలోని జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.చిర్రా రాజు, దూరవిద్య కేంద్ర సంచాలకులు



ఆచార్య వి.రామచంద్రంతోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని మహాత్మా జ్యోతిరావుపూలే నివాళులర్పించారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి

*ప్రభాతవార్త సుబేదారి:*

జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ డిసెంబర్, 14వ తేదీ శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ తెలియజేశారు. జిల్లా న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ, బ్యాంకు అధికారులతో మరియు న్యాయవాదులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం" అని తెలిపారు. 14, డిసెంబర్,2024 శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను మరియు రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రీలిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ పట్ల వారి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీసులతో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా మొదలగు అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసులను మాఫీ చేసుకునుటకు కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశం. అత్యధిక కేసుల పరిష్కారం కోసం కక్షిదారులను ఒత్తిడిలకు గురిచేయకుండా, అధిక సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం మా వంతు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్, వరంగల్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల.జీవన్ గౌడ్, పోలీసు అధికారులు, వివిధ చిట్ ఫండ్ మేనేజర్లు, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంబంధ అధికారులు, ఇన్సూరెన్స్ సంబంధ న్యాయవాదులు మరియు న్యాయవాదులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ల అమలుకై పోరాడుదాం

*నవంబర్ 28, ప్రభాతవార్త బాలసముద్రం :*

గురువారం మధ్యాహ్నం హనుమకొండలోని ములుగు రోడ్డు జంక్షన్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. శ్రావణ్ మాట్లాడుతూ ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలని, స్త్రీ పురుష సమానత్వంకై పోరాడిన గొప్ప మహనీయుడు పూలె అని అసమానతలు, అంటరానితనం ,అస్పృశ్యత, ఆదివాసి, దళిత ,గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులేని సమాజం కోసం పూలె స్ఫూర్తితో పోరాడుదాం అని జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోరాడాలన్నారు. అదేవిధంగా ఆ సంఘ రాష్ట్ర కో కన్వీనర్ ఎం. గణేష్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ఈ దేశంలో బ్రాహ్మణీయ ఆదిపత్య అగ్రకుల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడలని, దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పూలే అందించిన స్ఫూర్తితో పోరా డాల్సి న అవసరం విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెమొ క్రటిక్ స్టూడెంట్స్ అసో సియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ శివ, జిల్లా నాయకులు సుచేందర్, సాదిక్, అనిల్, అశోక్, రమ్య, సౌమ్య లతో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## పీడిత జనబాంధవుడు జ్యోతిరావు పూలే

*..రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 28 :*

మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ ,మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయిత దళిత రత్న మల్లేష్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని జన్మించిన తండ్రి గోవిందరావు పిష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి జ్యోతిరావు పూలే పేరు వచ్చిందని,అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిల్లోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబర్ 24న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల హక్కుల పొందడానికి సత్య సోదిక్ ఏర్పాటు చేశారు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్తగా ఉద్యమకారునిగా సంస్కరణ ఉద్యమం సామాజిక ప్రజాస్వామ్యం స్థాపించటం భారతదేశానికి ఎంతో గర్వకారణం అని గుర్తు చేశారు.మహోత్తర సందేశాన్ని అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే రచించిన మహత్తర గ్రంథం గులాంగిరి సమాజంలో ఆనాటి పరిపాలన విధానంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కంకణం కట్టుకున్నారు దీనికి అప్పటి సంఘసంస్కర్త విటల్ రావు కృష్ణాజి వందేకర్ మహాత్మ బిరుదు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్,ఎల్లయ్య ఐత రామచందర్ దళిత నాయకులు భగవాన్, ఎంజెఎఫ్ మండల కోశాధికారి అయిత లక్ష్మణ్ సత్తుపల్లి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*నవంబర్ 28, ప్రభాతవార్త బాలసముద్రం :*

టి జి ఎస్ ఆర్ టి సి హను మకొండ డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు ది 29 112024 శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ శ్రీ ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి 12:00 వరకు హనుమకొండ పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగేమ్, ఖిలా వరంగల్, హనమకొండ, హసన్ పర్తి, కమలా పూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు డిపో అభివృద్ధి మరియు బస్సు సర్వీసులపై తమ తమ సూచనలను సలహాలను ఈ నెంబర్ కి 99592260492 ఫోన్ చేసి తెలియజేయాలని హన్మకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.






## కేయూ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ మహిళల జట్టు ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :*

కేయూ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ మహిళల కబడ్డీ జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. కరాయికుడి అలగప్ప యూనివర్శిటీలో జరిగే పోటీలలో ఈ గట్టు పాల్గొంటుందని ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. క్రీడాకారులను కేయూ ఉపకులపతి ఆచార్య ప్రతాప్‌రెడ్డి, రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి అభినందించారు.



## ఆర్ట్స్ కళాశాలలో జ్యోతిరావుపూలే వర్ధంతి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 28 ప్రభాతవార్త :*

సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే 134వ వర్ధంతికార్యక్రమం గురువారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అధ్యక్షతను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్‌జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రొ.జ్యోతి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే గొప్ప సాంఘిక సంఘ సంస్కర్త అని, సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపడానికి, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహానాయకుడు అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలకు విద్యను నేర్పిన మొట్టమొదటి వ్యక్తి అని, నేటి విద్యార్థిని విద్యార్థులు మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను అనుసరించాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డా.కర్ణాకర్‌రావు, డా.శేషు, సదాశివ్ , అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్ ఖాన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్

*ప్రభాతవార్త సుబేదారి:*

గురువారం రోజు ఉదయం హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అజీజ్ ఖాన్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చం మరియు శాలువాతో సత్కరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ సెక్రెటరీ వీరన్న జాయింట్ సెక్రెటరీ కాశిబుగ్గ రవి సీనియర్ క్రీడాకారులు మల్లారెడ్డి రడం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## వరంగల్ జిల్లా పరిషత్ ఏ ఈ పై ఏసీబీ రైడ్స్

### ..5 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఏఈ కార్తీక్

*హన్మకొండ బ్యూరో నవంబర్ ప్రభాత వార్త 28*

:కాంట్రాక్ బిల్లుల ఫైల్ క్లియరెన్స్ కోసం వర్ధన్నపేట మండలం కడారి గూడె కు చెందిన మాజీ సర్పంచ్ సతీష్ ను డబ్బులు డిమాండ్ చేసిన ఏఈ కార్తీక్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గురువారం ఏసీపీ అధికారులను ఆశ్రయించిన మాజీ సర్పంచ్ సతీష్ హరిత కాకతీయ హోటల్ లో లంచం ఇస్తుండగా ఏసీబీకి అధికారులు వెంటనే ఏ ఈ పట్టుకున్నారు.పట్టుబడ్డ ఏఈ కార్తీక్ ను జిల్లా పరిషత్ కార్యాలంతో విచారణ జరుపుతున్న ఏసీబి అధికారులు



# కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులకు రైతులకు అవగాహన

కల్పిస్తున్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

ఎఫ్ ఏ క్యూ నిబంధనలకు లోబడి ధాన్యం కొనుగోలు చేయబడతాయి

రైస్ మిల్లర్లపై అనవసర అబాండాలు వేయవద్దు

రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చే రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎఫ్ఎ క్యూ నిబంధనలకు లోబడి తీసుకురావాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ సూచించారు. గత నాలుగు రోజులుగా ఆయన ములుగు జిల్లాలోని పలు కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి రైతులతో సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతూ వారికి అవగాహన కల్పిస్తున్నారు. ధాన్యం నిబంధనలకు లోబడి ఉన్నప్పుడే కాంటాలు పెట్టాలని అలాంటి ధాన్యం ను రైస్ మిల్లర్లు కోతలు విధించవారని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిబంధనలకు లోబడి ఉండకుండా అధిక తేమశాతం, మట్టి బిడ్డలు, చెత్తాతాలు, రంగు మారిన ధాన్యం, ముడుసుకుపోయిన ధాన్యం, ఉంటే మిల్లర్లు నష్టపోతారని అందుకే తాను సెంటర్ల వద్దకు వచ్చి రైతులకు, నిర్వాహకులకు సూచనలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం లో తేమశాతం 17, చెత్త,తాలు 1 శాతం మట్టిబడ్డలు రాళ్లు 1 శాతం చెడిపోయిన రంగుమారిన మొలకెత్తిన పురుగుతున్న ధాన్యం 5 ముడుచుకు పోయిన ధాన్యం 3 శాతం, తక్కువ రకం మిశ్రమము 6 ఉన్నటువంటి ధాన్యాన్ని మాత్రమే సెంటర్ నిర్వాహకులు కాంటాలు పెట్టాలగుతారని అలాంటి ప్రమాణాలతో కూడిన ధాన్యం రైస్ మిల్లుకు చేరితే ఎలాంటి కోతలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యమును బిల్లింగ్ చేస్తేనే 67 కిలోలు బియ్యం రావడంలేదని అలాంటిది ప్రమాణాలు లేకుండా తీసుకువచ్చే ధాన్యం మిల్లింగ్ చేస్తే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు కొట్లాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైస్ మిల్లులు ఏర్పాటు చేస్తే మిల్లర్లు తీవ్రస్థాయిలో నష్టపోతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇప్పటికైనా సెంటర్ నిర్వాహకులు రైతులు అర్థం చేసుకొని తమ పండించిన ధాన్యాన్ని ఎఫ్ ఎ క్యూ నిబంధనలకు లోబడి తీసుకురావాలని ఆయన కోరారు . ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ వెంట అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

తెలంగాణ రైతు సంఘం

ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా



**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** ములుగు మండల కాసిం దేవి పేట గ్రామంలో ఈరోజు తెలంగాణ రైతు సంఘం బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి గఫూర్ పాషా మాట్లాడుతూ రైతులు వరి కోతలు కోసి కల్లాలలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తా ఉన్నా నేటి వరకు కొనుగోలు ప్రక్రియ ప్రారంభించలేదని అన్నారు. ప్రభుత్వము సన్న వడ్లు పండిస్తే 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పడం వల్ల రైతులందరూ సన్న రకాలైనటువంటి పంటలను వేయడం జరిగింది. ఇట్టి పంటలు ఈ సంవత్సరం కంపునల్లి వచ్చి సన్నధాన్యం దిగుబడి గణనీయంగా పడిపోయిందని ఎకరాకు 7 కింటల నుండి 14 వరకు మాత్రమే దిగుబడి వచ్చిందని వచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే మిల్లర్లు ఈ సన్నధాన్యం మాకు అద్దని కరాకండిగా చెప్పేస్తున్నారు. దిక్కు దోచని స్థితిలో రైతులు ఏమి చేయాలో తెలియక ధాన్యం కాడ పడి కాపులు కాస్తా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఎలాంటి తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వము ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. సెంటర్ యజమానులు రైతులను మిల్లు ఓనర్ల దగ్గరికి పోయి తరుగు గురించి మాట్లాడుకోవాలని చెప్తా ఉన్నారని రైతులు వాపోతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక క్వింటా ధాన్యముకు 6 కిలోల నుండి 10 కిలోల వరకు తరుగు పేరుతో ఇస్తేనే కొంటామని మిల్లు యజమానులు చెబుతున్నారని రైతులు చెప్పడం జరుగుతా ఉంది. ఎలాంటి తరుగు తీయకుండా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్య తీసుకొని ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రత్నం ప్రవీణ్, ఎండి సద్దాం హుస్సేన్, పురుషోత్తం మొగిలి, మోరే సంపత్, రైతులు ,మహారాజు రవి, ఎన్నిండ్ల శ్రీకాంత్, దురిసిన పెల్లి పురుషోత్తం రావు, లింగంపల్లి సుధాకర్ రావు, మరి అయిలమల్లు, కనకం రంజిత్, మొండయ్య, జంజర్ల సమ్మయ్య, మద్రి రమేష్, సకినాల సంపత్, సకినాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై సారధి కళాకారుల కళాయాత్ర



**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం గురువారం ములుగు మండలం కాసిం దేవి పేట, దేవగిరిపట్నం, జగ్గన్నపేట గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఒక్కొక్క పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలి అనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్ము పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభను జయప్రదం చేయండి

మాలల ఐక్యవేదిక ములుగు జిల్లా కోకన్వీనర్ జనగాం రవీందర్

**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** డిసెంబర్ 1వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే మాలల సింహగర్జన సభ గోడ పత్రికలను ఈరోజు వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో మాలల ఐక్యవేదిక ములుగుజిల్లా కో కన్వీనర్ జనగాం రవి ఆధ్వర్యంలో ఆవిష్క రించడం జరిగింది. ఈకార్యక్రమం అనంతరం జనగాం రవి మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తారీఖు ఎస్సీ వర్గీకరణపై పై సుప్రీం కోర్టు తీర్పును మేము వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1వ తారీఖున సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ 10లక్షలమందితో జరగబోయే మాలల సింహగర్జన సభకు ప్రతి ఇంటినుండి ఒకరు లేదా ఇద్దరు తరలి వచ్చి మాలల యొక్క సత్తా చాటాలని మన వేంకటాపూర్ మండలం నుండి మాల కుటుంబ సభ్యులు మేధావులు యువకులు హాజరై ఇట్టి మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల కుల పెద్దలు కుక్కల నారాయణ అంబటి నర్సయ్య బండారి సందీప్ నారమల్ల దేవేందర్ బైరమల్ల ఐలయ్య బామండ్లపెల్లి రాజమల్లు రమణయ్య పొనగంటి కార్తీక్ జనగాం సుశాంత్ పాల్గొన్నారు



# ములుగు వార్త

## రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి



**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎఫ్ ఏ క్యూ నిబంధన మేరకు ఉన్న ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు కామన్ రకానికి 2300 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందని ఆయన తెలిపారు.అలాగే ఈ సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సన్నధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయల బోనస్ సైతం చెల్లిస్తుందని ఆయన సూచించారు. మధ్య దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని, నిబంధన మేరకున్న ధాన్యమును కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని ఆయన రైతులకు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య

ములుగు జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

**ములుగు, నవంబర్ 28, తర్వాత వార్త :** గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర సాధన మలి ఉద్యమ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ గారి 15 వ , వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లాలోని మండల కేంద్రాలలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపాల వద్ద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మత్స్య పారిశ్రామిక డైరెక్టర్లకు, ముదిరాజ్ మహాసభ నాయకులకు బంధు బంధువులు, ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ బొల్లు దేవేందర్ ముదిరాజ్ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు, మత్స్య పారిశ్రామిక ములుగు జిల్లా అధ్యక్షులు సాదు రఘు పిలుపునిచ్చారు.

## సెకండ్ ఏఎన్ఎం ల పోస్టులను పెంచి నియామకాలు చేపట్టాలి

**ములుగు, నవంబర్ 28, తర్వాత వార్త :** సెకండ్ ఏఎన్ఎం ల సమస్యల పై డి యం అండ్ హెచ్ ఓ గారికి వినతి పత్రం అందించడం జరిగినది అలాగే సార్ కి శాలువా తో సత్కరించిండం జరిగినది,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ డిసెంబర్ 29వ, తేదీన నిర్వహించే పరీక్షలకు గతంలో విడుదల చేసిన 1931, పోస్ట్ లకు అందముగా పెంచి నియామకాలు చేపట్టాలని కోరారు వయసు రీత్యా అవకాశం లేని రెండవ ఏఎన్ఎంల కు 10,లక్షల రూపాయలు లైఫ్ టైం గ్రాట్యుటీ కింద రిటైర్డ్ మెంట్ సమయంలో ఇవ్వాలని,100/, గ్రాస్ సాలరీ తక్షణమే అమలు చేయాలని, పరీక్ష రాసినా కూడా ఉద్యోగం పొందే లేనటువంటి సెకండ్ ఏఎన్ఎం లకు పలితాల అనంతరం గ్రాస్ సాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు , పరీక్ష సిలబస్ లో చేసే వర్క్ ఆధారంగా ప్రశ్నలు ఇవ్వాలి, ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని, పిహెచ్ సిలలో ఏ ఎన్ ఎం లను ఓపీ డ్యూటీలు వేయిస్తున్నారు,ప్రతీ పిహెచ్ సిలలో ఒక ఓపి ఎ ఎన్ యం ఉండేలా ఏర్పాటు చేసి తద్వారా ఏర్పడిన కాలీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు పి సరోజన,కోడి సుజాత, కొమురం సుజాత, సంపూర్ణ, లక్ష్మి, స్వప్న, శోభారాణి పావణి, భాగ్య ,ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, కవిత, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ

కళా ప్రదర్శనల కార్యక్రమం నిర్వహణ.
జూనియర్ కళాశాల మైదానం నుండి ర్యాలీ ప్రారంభం
డి ఎల్ ఆర్ గార్డెన్ లో కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం
ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి
.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :** నేడు జిల్లా కేంద్రం లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ, కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగు తుందనీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించ నున్న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ గార్డెన్ ను సంద ర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల ర్యాలీ మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభమయి, డి ఎల్ ఆర్ గార్డెన్ చేరుకొని మధ్యాహ్నం 3 గంటలకు నుండి రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లా కు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు హాజరవు తారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ బీ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవ్ రాజ్, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, ఎం పి ఓ రహీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## జిల్లా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 28(ప్రభాతవార్త ).** జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు ఘనంగా జరిగాయి. జెవివి రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య ముఖ్య అతిథిగా, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా లోని అన్ని మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిది కొండ చెంచయ్య మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ వైఖరుల ను పెంపొందించేలా జనవిజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్ అనేక రౌండ్ లలో నిర్వహించి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో జెడ్పి హెచ్ఎస్ పాఠశాల విభాగం నుండి పస్రా నాగారం స్కూల్, ప్రైవేట్ పాఠశాలల విభాగం లో సేంట్ మేరీ స్కూల్ పస్రా, రెసిడెన్సియల్ స్కూల్ విభాగం నుండి ఎంజెపి వెంకటాపూర్ (ములుగు), తెలుగు మీడియా విభాగం నుండి జెడ్పి హెచ్ఎస్ నల్లగుంట పాఠశాలలు ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైనాయి. తదుపరి డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రియ అవగాహనా కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం లోని ప్రముఖ వైద్యడు వరప్రసాద్ రావు, జెవివి ములుగు జిల్లా అధ్యక్షులు కోయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి, చెకుముకి జిల్లా కన్వీనర్ పల్లె నాగరాజు, కో కన్వీనర్ పోడెం సమ్మయ్య, పత్రీ కిరణ్, జెవివి కోశాధికారి నాగేందర్, రజిత, కన్నాయిగూడెం ఎంఈఓ శ్రీనివాసులు, ఏటూరునాగారం హెచ్ఎం వాసం సాంబశివరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా బాద్యుడు రవి, డివైఎఫ్ఐ జిల్లా బాద్యుడు ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూర్భా హైస్కూల్‌కు జిల్లా స్థాయిలో కీర్తి ప్రతిష్టలు

క్రీడలు, విద్యతో పాటు కరాటేలో వన్నె తెస్తున్న విద్యార్థులు
హైస్కూల్ ప్రిన్సిపల్ సేవలు, వ్యాయామ ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది
విద్యార్థులు కరాటే పోటీల్లో పతకాలు
విద్యార్థులను ప్రసంశించిన మండల విద్యాశాఖ అధికారి



**తాడ్వాయి, నవంబర్ 28, ప్రభాతవార్త:** మారుమూల ప్రాంతంలోని మండలమైన తాడ్వాయి కస్తూర్బా హైస్కూల్‌కు జిల్లా స్థాయిలో కీర్తి ప్రతిష్టలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా ఈ పాఠశాల విద్యార్థులు చదువుతున్నారు. ఈ హైస్కూల్ ప్రిన్సిపల్ మాత్రం విద్యార్థులు చదువుకునే భవనమే బడి. ఆ భవనమే సరస్వతి నిలయంగా భావించి పని చేస్తున్నారు.విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ఉపాధ్యాయలతో శిక్షణ ఇప్పిస్తున్నారు.ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన సూర్య అకాడమి కరాటే పోటీల్లో ఈ హైస్కూల్‌కు చెందిన బాలికలు విజయం సాధించారు. జిల్లా స్థాయి పోటీల్లో సిల్వర్ పతకాలు సాధించి అధికారుల మన్ననలు పొందారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసేందుకు పోటీల కమిటీ అధికారులు నిశ్చయించు కున్నట్లు తెలిసింది. బాలికలు చిన్న వయస్సు అయినా భయపడకుండా కరాటే పోటీల్లో తలపడి పతకాలు సాధించడం అభినంద నీయమని అధికారులు అంటున్నారు. సూర్య అకాడమీ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. మండల విద్యాధి కారి రేగా కేశవరావు చేతుల మీదుగా బాలికలకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటి మంకిడి స్వామి, సూర్య మాస్టర్ చందా హన్మంతరావు, విద్యార్థులు, ప్రిన్సిపల్‌లు ఉన్నారు. ఈ హైస్కూల్‌లో చదువుతుంది నిరుపేద విద్యారు ్ధలైనప్పటికీ ప్రతిభా వంతులుగా ఎదుగుతున్నారని ఎంఈవో అన్నారు. పేద విధ్యార్థులను అభివృద్ధి చేయడంలో హైస్కూల్ నిర్వాహకులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ములుగు జిల్లా స్థాయిలో పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు వస్తున్నాయని అన్నారు. కోయిల సారయ్య అనే విద్యావేత్త, ఈ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభా వంతులుగా ఎదిగేందుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా కస్తూర్బా హైస్కూల్ పేరు ప్రఖ్యాతలు పొందుతుంది.

## సిపిఎం పార్టీ జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలి

**గోవిందరావుపేట ప్రభాతవార్త.నవంబర్ 28** సిపిఎం పార్టీ జిల్లా మహా సభలను డిసెంబర్ 6 ,7 తేదీలలో ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి తెలిపారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ, సిపిఎం పార్టీ జిల్లా డిసెంబర్ 6,7, తేదీలలో జరిగే రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు . నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు . సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి రాజ్యాంగంలోని మూల స్తంభాలైన లౌకికవాదం ఆర్థిక స్వలంబానను దెబ్బతీస్తూ మత ప్రతిపాదిక మీద దేశంలో విభజన తెచ్చి ప్రశ్నించే గొంతు పై దాడి చేస్తుందన్నారు. ములుగు జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సిపిఎం పార్టీ మహాసభలు ఎటునాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు . డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు .ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, తీగల ఆగిరెడ్డి,కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం ,వంక నాగేష్ ,కొటె కృష్ణారావు, జి ఐలయ్య, సామ చంద్రారెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి, ఎం రాజుపాల్గొన్నారు.

## పశు గర్భకోశ వ్యాధులపై రైతులకు అవగాహన



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 28 (ప్రభాతవార్త).** పశువులకు సంక్రమించే గర్భకోశ వ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఈఓ డి ఎల్ డి ఏ వైద్యులు రఘుబాబు తెలిపారు. ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గురువారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి కొమురయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఉచిత చికిత్స శిబిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్యులు రఘుబాబు తో పాటు జిల్లా వైద్యులు పవన్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, నరసింహ, హరీష్ లు పాల్గొని రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం 125 గేదెలకు గర్భకోశ చికిత్స నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఐలుమల్లు స్థానిక గోపాల మిత్ర వలస శ్రీనివాస్ తోపాటు ఆయా గ్రామాలకు చెందిన గోపాలమిత్రలు శతకోటి వినోద్ కుమార్, భూక్య వెంకన్న, వాసంపల్లి నరేందర్, సాంబయ్య గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజు ఆలయంలో అన్నసంతర్పణం

గోవిందరావుపేట ప్రభాతవార్త



గోవిందరావుపేట మండల కేంద్రంలో గోవిందరాజుల స్వామి ఆలయంలో గురువారం మండల పరిషత్ సూపర్డెంట్ గద్దె సాయి దుర్గా లక్ష్మి రామారావు దంపతులు పార్వతి పరమేశ్వరులకు, సాయిబాబా స్వామికి, అభిషేకం ఆలయ అర్చకులు సాయి తేజ ఆధ్వర్యంలో ఆలయంలో మధ్యాహ్న హారతి లోఅయ్యప్ప స్వామి భక్తులు, దంపతులు,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ అర్చకులు సాయి తేజ పంపిణీ చేశారు. అనంతరం సాయి దుర్గ లక్ష్మి దంపతులు మండలం లోని అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నసంతర్పణ చేసి, స్వాముల ఆశీర్వాదం తీసుకొని,వారికి పండ్లు అందజేశారు, అన్నసంతర్పణ కార్యక్రమంలో , మండల రెవెన్యూ అధికారి సృజన్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జవహర్ రెడ్డి , సిబ్బంది భక్తులు పాల్గొన్నారు, ఆలయ కమిటీ అధ్యక్షుడు మాచినేని రాజారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, స్వాములకు భక్తులకు, స్వయంగా వంటలు చేసి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు భావిభారత శాస్త్రజ్ఞులుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదపడుతాయి

### -విజయవంతమైన సైన్స్‌ఫెయిర్

### -డీఈవో మామిడి జ్ఞానేశ్వర్

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

విద్యార్థులు భవిష్యత్తులో భావిభారత శాస్త్రజ్ఞులుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు ఎంతగానో దోహదపడుతాయని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ అన్నారు. వరంగల్ జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలోని శివాని పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ముగిసింది వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ అనేది విద్యార్థులకు పండుగ లాంటిదని, ఉల్లాసంగా ఉత్సాహంగా మూడు రోజుల పాటు విద్యార్థులంతా సైన్స్ ఎగ్జిబీట్లను ప్రదర్శన చేశారని, మూడు రోజుల పాటు సందర్శనకు విద్యార్థులు తరళిరావడం సైన్స్ పట్ల వారికి గల మక్కువకు నిదర్శనం అన్నారు. డీఈవో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో జిజ్ఞాస సృజనాత్మకత, పరిశోధన చేసే గుణం నేటి విద్యార్థుల్లో అభివృద్ధి చెందడం దేశ భవిష్యత్‌కు మంచి సంకేతం అని తెలిపారు. భావి భారత శాస్త్రజ్ఞులుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహద పడుతాయని, విద్యార్థులలో సృజనాత్మక సామార్థ్యం పెంపొందుతుందని తెలిపారు. జడ్జిమెంట్ కమిటీ కన్వీనర్లు, బిక్షపతి, మంగ్య ఆధ్వర్యంలో డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ విజేతలను ప్రకటించారు. విజేతలకు ప్రశంస పత్రాలు, బహుమతులను అందజేశారు. 148 ఇన్స్పైర్ ప్రాజెక్ట నుండి 14 ప్రాజెక్టులను 352 రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనల నుండి సీనియర్ విభాగంలో ఏడు జూనియర్ విభాగంలో ఏడు మొత్తం 14 ఎగ్జిబీట్లను ఉపాధ్యాయ కృత్యాల విభాగంలో ఒకరిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశామని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ జిల్లా సైన్స్ అధికారి డా.కట్ల శ్రీనివాస్ తెలిపారు. ముగింపు రోజు కూడా విద్యార్థులు వేలాదిగా సందర్శనకు తరళివచ్చారు. మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో 6000మందికి పైగా విద్యార్థులు 185 పాఠశాలల నుండి పాల్గొన్నారని తెలిపారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ న్యూఢిల్లీ నుండి ఇన్స్పైర్ ప్రాజెక్టుల జడ్జిమెంట్ కొరకు ప్రతినిధులు వచ్చారని, ఇన్స్పైర్, ఆర్భివిపి ఎగ్జిబీట్లను వరంగల్ జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాల నుండి నిష్ణాతులైన ప్రిన్సిపాల్‌లు, అసిస్టెంట్ ప్రొఫేసర్లు, లెక్చరర్లు వివిధ అంశాల ఆధారంగా మూల్యాంకనం నిర్వహించి విజేతలను ఎంపిక చేశారన్నారు. ముగింపు సమావేశంలో వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివాజి పబ్లిక్ స్కూల్ చెన్నారావుపేట మండలం జల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ మండలం సూరిపల్లి కేజీబీవీ, దుగ్గొండి పాఠశాల విద్యార్థుల నృత్యాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కమిటీ కన్వీనర్లు తేజావత్ జయ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాలైన కళా ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎంఈవో కొర్ర సారయ్య, చెనానరావుపేట ఎంఇతో బైరి సరళ, జీసిడీవో కొల్లూరి ఫ్లొరెన్స్, ఏఎంవో ఉండ్రాతి సుజన్‌తేజ, డీసీఈబీ చైర్మన్ గారె కృష్ణమూర్తి, సైన్స్ ఫెయిర్ నిర్వాహణ కమిటీ సభ్యులు పట్టాబి, శివాని, పబ్లిక్ స్కూల్ ఫౌండర్ మోతి సమ్మిరెడ్డి, చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, డైరెక్టర్ రావుల వర్మ, ట్రస్మా నాయకులు, నాగార్జునరెడ్డి, రమేష్, ప్రెస్ అండ్ పబ్లిసిటీ కమిటీ కన్వీనర్ ఎల్ సుధాకర్‌రావు, కో కన్వీనర్ పిన్నింటి బాలాజీరావు, సైన్స్ ఫెయిర్ వివిధ కమిటీల కన్వీనర్లు లక్ష్మయ్య, పాపమ్మ, అనిత రంగారావు, పట్టాభి, జయ, మంగ్య, బిక్షపతి, రామచంద్రరావు, జ్యోతిలక్ష్మి, రమేష్‌బాబు, రామస్వామి, శ్రీనివాస్, వెంట్రాంర్సయ్య, రామచంద్రు, జ్యోతిర్మయి, పరమేశ్వర్, స్వరూప, అబ్దుల్ రజాక్, పరమేశ్వర్, సైన్స్ ఫెయిర్ వివిధ కమిటీల కో కన్వీనర్‌లు రాంగోపాల్‌రెడ్డి, వి.కృష్ణమూర్తి, శ్రవణ్, సురేష్, బాబు, కిరణ్, కృష్ణ, పరమేశ్వర్, రవీంద్రనాథ్, అజీజ్, భాస్కర్, సోమలక్ష్మి, శ్రీనివాసులు, శ్రీనివాస్, సురేందర్, రఘువీర్, మల్లయ్య, ప్రవీణ్‌కుమార్, సుమలత, వేణుగోపాలరావు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రతకు కేరాఫ్ రేగొండ

### మండల కేంద్రంలో ఎక్కడ చెత్త అక్కడే

### వెలగని వీధి దీపాలు, ఐమాక్స్ లైట్లు

### గడిపల్లి హైస్కూల్ వద్ద చెత్త డంపు చేయొద్దు అంటున్న గ్రామస్తులు

### పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

ప్రభాతవార్త, రేగొండ :

పేరుకే మండల కేంద్రం. అపరిశుభ్రతకు మారుపేరుగా రేగొండ మారింది. ఎక్కడ చెత్త అక్కడే మురికికుంపాలుగా మారుతున్న పట్టించుకున్న నాధుడు కరువయ్యాడు. మండల కేంద్రంలో అన్ని సమస్యలే కొట్టుమిట్టాడుతున్న పంచాయతీ కార్యదర్శి పట్టించుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు కూడా మండల కేంద్రాన్ని పరిశీలించడం లేదని, పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేగొండ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమస్యల వలయంలో చిక్కుకుంది. మండల కేంద్రంలోని భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారి బస్టాండ్ సమీపంలో డ్రైనేజీ నీరు రోడ్డుపైనే పారుతుంది. చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు ఆ దుర్వాసనకు తట్టుకోలేక ఇబ్బందులకు ఎదురవుతున్నారు. అక్కడ పారుతున్న నీరు వాహనాల రాకపోకలకు కొంతమంది పాదాచార్లపై పడుతుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, రెడ్డి కాలనీ, గడిపల్లిలో ఎక్కడ చూసినా చెత్త కనబడుతుంది. ఎన్నిసార్లు గ్రామపంచాయతీ సిబ్బందికి చెప్పిన చెత్తను తీసివేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల చెత్త పేరుకుపోయి నెలల తరబడి ఉంటున్న పంచాయతీ కార్యదర్శికి చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు అధికారులకు చెప్పినప్పటికీ మేము సర్వేలో ఉన్నామని మాకు ఇప్పుడు తీరదని చెబుతున్నారని అంటున్నారు. గడిపల్లిలో చెత్త పొయ్యద్దు... మండల కేంద్రంలోని గడిపల్లిలోని హైస్కూల్ వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ లో రావులపల్లి, రేగొండకు సంబంధించిన చెత్తను పోయొద్దని ఆ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఫంక్షన్ హాల్, చికెన్ సెంటర్లు, వైన్ షాపులు, బెల్ట్ షాపులకు సంబంధించిన చెత్తను తీసుకువచ్చి డంపింగ్ యార్డులో పోసి కాలబెట్టడం వల్ల పొగ కమ్మి చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ దగ్గరే హై స్కూల్ ఉండడంతో చెత్త కాలబెట్టుతున్నప్పుడు వచ్చే పొగకు విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారని అధికారులకు గ్రామస్తులు విన్నవించారు. రావులపల్లి, రేగొండలో కూడా డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శికి గడిపల్లి వాసులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరించారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించకపోతే రెండు రోజుల్లో ధర్నాకు దిగుతామని గడిపల్లి వాసులు చెబుతున్నారు. వెలగని వీధి దీపాలు, ఐమాక్స్ లైట్లు పేరుకు పెద్ద మండల కేంద్రమైనప్పటికీ అన్ని సమస్యలే అన్న చందంగా రేగొండ మండలం మారింది. చుట్టుపక్కల 37 గ్రామ పంచాయతీల ప్రజలతోపాటు, చిట్యాల, పరకాల, గణపురం, కొత్తపల్లి మండలాల ప్రజలు ఇక్కడి నుంచి ప్రయాణం కొనసాగిస్తారు. రాత్రిపూట ఎక్కడ చూసినా వీధిలైట్లు వెలగడం లేదు. గ్రామంతో పాటు, ప్రధాన రహదారి, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ సమీపంలో ఐమాక్స్ లైట్లు ఉన్నప్పటికీ అవి వెలగకపోవడంతో చీకటి మయంగా మారింది. వీధిలైట్లు దసరా పండుగకు తప్ప మరి ఏనాడు పెట్టిన సందర్భాలు లేవని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఐమాక్స్ లైట్ల నిర్వహణ మాకు సంబంధం లేదని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నట్లు ప్రజలు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రిపూట కుక్కల బెడద, పాముల బెడదతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ మండల ఉన్నతాధికారులు మండల కేంద్రాన్ని పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని, ఐమాక్స్ లైట్ల నిర్వహణ, వీధిలైట్లను పెట్టించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.







# చదువుకు పేదరికం ఎప్పుడు అడ్డురాదు

### -మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

చదువుకునేందుకు పేదరికం వైఫల్యం ఎప్పుడు అడ్డురాదని మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల హాస్టల్లో 300 మంది విద్యార్థులకు కలామ్స్ ఫౌండేషన్ ఉప్పరపల్లి వారు అందె యాదగిరి- లావణ్య, మహమ్మద్ హాఫీజ్ మహ్మద్ నజియాబేగం వారి సహకారంతో గురువారం దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ




పేద తరగతి కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులకు దూరమవుతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వాలు కస్తూర్బా స్కూల్ ఏర్పాటయ్యాయన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎన్ని ఆస్తులు అంతస్తులు ఉన్నా అవి చిరకాలం ఉండవని విద్యనే ఎల్లప్పుడు మనకు సహకరారంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ సందర్భంగా దుప్పట్ట దాత అందె యాదగిరి లావణ్య(యూఎస్ఏ) మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభావంతులైన విద్యార్థులు ఉంటారన్నారు. సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఇలానే రానున్న రోజుల్లో ప్రతిపగలిగిన విద్యార్థులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీనివాణి, ఎస్ఐ రాజేష్‌రెడ్డి, ఎంఈవో సరళ, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్, మిట్టపల్లి జ్యోతి, కలామ్స్, ఫౌండేషన్ అధ్య కార్యదర్శులు ఎండి బాషమియా, పరికి మధూకర్, మరో దాత మహమ్మద్ హపీజ్, లీగల్ అడ్వైజర్ ఊడుగుల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, ఎన్‌హెచ్‌సిడబ్ల్యువో డివిజన్ అధ్యక్షకార్యదర్శులు నర్మెట యాదగిరి, బొమ్మెర యాలాద్రి, కలామ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి హనుమాన్ల రాజేందర్, పెళ్లి ప్రభాకర్, ఊడుగుల రాజ్‌కుమార్, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథమే దేశాభివృద్ధికి దోహదపడుతుంది

### -ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

శాస్త్రీయ దృక్పథమే దేశాభివృద్ధికి దోహదపడుతుంది అని ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్షణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం గీతాంజలి ప్రైమరీ స్కూల్ త్రివేణి కాలేజీ ప్రాంగణంలో సృజనాత్మకంగా స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఈ కార్యక్రయ ప్రారంభ సమావేశానికి వరంగల్ జిల్లా జేవిబి అధ్యక్షులు మోతే ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జెవిబి రాష్ట్ర నాయకులు నీట్ వరంగల్ మాజీ ప్రొఫెసర్ ఈ లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పదాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని అన్నారు. 36 సంవత్సరాలుగా జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తుదని ఇందులో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారని ఇది ఒక పెద్ద శాస్త్రీయ పండగ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సారయ్య, జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి.ఎం జెడు, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వి సుబ్బారావు, వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి, మరోక గౌరవఅధ్యక్షులు డాక్టర్ పి భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుగులోతు సుధాకర్, కోశాధికారి పాక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ప్రజా పాలనప్రజా విజయోత్సవాలు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

## అలరించిన కళాకారుల ఆటాపాటలు

### ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్స వాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు. అలరించిన సాంస్క ృతిక ప్రదర్శనలుతెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్క ృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్స వాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు. తెలంగాణ భాషా సాంస్క ృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్క ృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశి ష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధు సూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.





## విద్యార్థులు ఉన్నత లక్ష్యయంతో చదవాలి


### ఆరోగ్యంగా ఎదగాలి,విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగి ఉన్నత లక్ష్యంతో చదవాలని, లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో వసతుల గురించి అడిగి తెలుసు కున్నారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్నీ అందించాలని అన్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సామాన్య శాస్త్రం పాఠాలను కలెక్టర్ పిల్లలకు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## అస్తమించిన ప్రముఖ జర్నలిస్టు ఆడెపు సాగర్సాగర్

### అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జర్నలిస్ట్ లోకం

### నివాళులర్పించిన జర్నలిస్టు యూనియన్ నాయకులు

### సాగర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ నగరం కాశిబుగ్గకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ తాడేపల్లి ఆడెపు సాగర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స ను అందించారు. ఫలితం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు ఎంజీఎం కు తరలించి చికిత్స అందించిన ఫలితం దక్కలేదు. జర్నలిస్ట్ సాగర్ గురువారం ఉదయం చికిత్స కు శరీరం సహకరించక పోవడంతో మృతి చెందాడు. సాగర్ కు భార్య.. ఒక కుమార్తె కలదు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు మున్సిపల్ కార్యాలయం నుండి కాశీబుగ్గ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ నగరంలోని జర్నలిస్టు యూనియన్ నాయకుల తోపాటు వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు సాగర్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సాగర్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం తోపాటు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సాగర్ కు నివాళులర్పించిన వారిలో జర్నలిస్టు యూనియన్ నాయకులు లెనిన్, గాడిపెల్లి మధు, కొరుకోప్పల నరేందర్, తోకల అనిల్ తో పాటు నరేందర్, టీవీ9 మధు, విజయ్, మట్ట దుర్గాప్రసాద్, కమటం వేణుగోపాల్, శ్రీధర్, భాస్కర్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ప్రజా ప్రతినిధులు, వరంగల్ తూర్పు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఉన్నారు.






## ఎల్కతుర్తిలో మహాత్మా జ్యోతి రావు పూలే వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యములో మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం చిత్రపటానికి నివాళులు అర్పించి వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ జ్యోతి రావు పూలే తత్వ వేత్త అని దేవదాసి .సతి సహగనం. భాల్య వివాహాలకు వ్యతిరేకంగా అలుపెరుగని ఉద్యమాలు చేశారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లను కలుపుకొని తన భార్య సావిత్రి బాయికి పూలే మొదటి సారిగా విద్యను బోధించిన తరువాత గ్రామ గ్రామాన తిరుగుతూ విద్య బోధన చేసిన ఉద్యమకారుడు అని ఈ సంద ర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్ర సేనారెడ్డి తోపాటు మాజీ అధ్యక్షుడు సంతాజి మాజి సింగల్ విండో అధ్యక్షులు గోలి రాజేశ్వర్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్ బొల్లె పోగు రమేష్ బాబు మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు శనిగరపు సాహూ, నితిన్, కోరే పున్నం చందర్ తదితర నాయకులు పాల్గొన్నారు



## భారీ మొత్తంలో పట్టుబడిన గంజాయి

### దహనం చేసిన పోలీస్ అధికారులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు




నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల విలువైన ఐదు వందల ముప్పై ఐదు కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి పర్యవేక్షణలో హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ పరిశ్రమలోని బాయిలర్ లో పట్టుబడిన గంజాయిని వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట ఎస్. ఐ రాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్లో ఉచిత కంటి వైద్య శిబిరంప్రారంభించిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ వరంగల్ నగరంలోని 28 డివిజన్ బిజెపి కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ గందె కల్పన నవీన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు, వర్తక వ్యాపారులు ఈ శిబిరంలో పాల్గొని కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల డివిజన్ ప్రజలు, వ్యాపారస్తులు, స్థానిక పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.





# మూఢ నమ్మకాలను విడనాడాలి

- విద్యార్థుల దృష్టి భవిష్యత్‌పై ఉండాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : విద్యార్థులలో శాస్త్రీయ ధృక్పథాన్ని పెంపొందించేందుకు చెకుముకి పోటీలు ఎంతో దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏకశిల బీఈడీ కాలేజీలో నిర్వహించిన చెకుముకి జిల్లాస్థాయి పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడేదాన్నే సైన్స్ అంటారు. అలాగే ప్రతీ విషయం వెనుక సైన్స్ దాగి ఉంటుందని, ఎలాంటి మూఢనమ్మకంలేదని గుర్తించాలన్నారు. విద్యార్థులు కూడా తరగతి గదిలో వినే పాఠాలను బయట ప్రాక్టికల్‌గా చేయడం అలవాటు చేస్తే ఎన్నో కొత్తవిషయాలు ఆవిష్కరణ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోసైన్స్, టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందాయని, ఒకప్పుడు ప్రతీ పని మనమే




చేసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు మనమీద భారం తగ్గి మన పనులను యంత్రాలతో చేసుకునే స్థాయికి సైన్స్ అభివృద్ధి చెందిందన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనేందుకు పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించాలన్నారు. ప్రతీ పోటీలలో పాల్గొనేందుకు పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతీ పోటీలో ఏదో ఒక కొత్త పరిజ్ఞానం విద్యార్థులకు వస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఉన్నత చదువులకోసం విద్యాసంస్థలను ఎన్నుకునే అవగాహన కలిగి ఉండాలన్నారు. నేర్చుకున్న ప్రతీ సబ్జెక్టు మీద దృష్టిసారించి తరగతి గదిలో విన్న పాఠాలను భవిష్యత్‌కోసం ఉపయోగపడేలా తమ కెరీర్‌ను మలుచుకో వాలన్నారు. ఉపాధ్యాయులు కూడా ఏ విధంగాబోధన చేస్తే విద్యార్థులకు సులభంగా అర్థం అవుతుందో అదే పద్ధతిలో పాఠాలను చెప్పాలన్నారు. మూఢ నమ్మకాలను ప్రారదోలి సైన్స్ మీద అవగాహన కలిగించేలా కార్యక్రమాలను చేపట్టే జనవిజ్ఞాన వేదిక టీమ్‌ను కలెక్టర్ అభినందించారు. 12మండలాల నుంచి వివిధ కేటగిరిలో జిల్లాస్థాయికి వచ్చిన 37టీం విద్యార్థులను కలెక్టర్ అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జిల్లాకు ప్రథమ బహుమతి వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన జీవ పరిణామం పుస్తకాన్ని కలెక్టర్, జనవిజ్ఞాన వేదిక టీం సభ్యులు ఆవిష్కరించారు. డీఈఓ ఎం.రమేష్, నీట్ ప్రొఫెసర్ కాశీనాథ్, ఏకశిల బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ మర్రెడ్డి, జిల్లా రవాణాశాఖ అధికారి రవీందర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## కేజీబీవీని ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

పాలకుర్తి, నవంబరు 28 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వంటగదిని పరిశీలించి మెనుకు సరిపడ వంటసరుకులు ఉన్నాయా, మెనూకి సరిపడ వంటసరుకులు ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వంట సరుకులు, వండే పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, శుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో అల్పాహారం ఆహార విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అభ్యస దీపికను ఖచ్చితంగా అనుసరించాలని, అదేవిధంగా ఈసారి వందశాతం ఫలితాలు సాధించాలని, టెన్‌జీపీఏ రావాలంటే ప్రతీరోజు బడికి హాజరుకావాలని విద్యార్థులకు సూచించారు. ప్రతీరోజు స్టడీ అవర్స్‌లో రెండు సమస్యలను ఇచ్చి పరిష్కరించేలా చూడాలని, పాత ప్రశ్నపత్రాలను సాధన చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తనిఖీలో తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను జయప్రదం చేయాలి

పాలకుర్తి, నవంబరు 28 ప్రభాతవార్త : ఈనెల 30న మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో నిర్వహించే ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవాల రైతుపండుగను రైతులంతా అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల భాస్కర్ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవసాయ శాఖ రైతుపండుగ తెలంగాణ పండుగ శుభసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా రైతుపండుగ మాసభను రైతులంతా అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలంలో ధాన్యం




కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం 23సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగిందని, ఐకేపీ ఆధ్వర్యంలో తొమ్మిది, పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో తొమ్మిది, తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో ఐదు, మొత్తం 23సెంటర్లకు గాను 485తాటిపత్రిలు, 28 మైచర్ మిషన్లు, 17 కాంటాలు, 20ప్యాడీ క్లీనర్లు, 11క్యాలి పర్స్ పంపించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అనుముల మల్లారెడ్డి, డైరెక్టర్లు పసులాది చిన్న యాకయ్య, గంగాపురం స్వామి, ఐలబెల్లి విజయకుమార్, దుబ్బయాకయ్య, దేవరాయ వెంకన్న, గోనె అశోక్, వంగాల అశోక్, మహ్మద్ నజీర్, ఘనపురం నర్సయ్య, మోతుకు రాజు నంగునూరు, సోమేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలి

పాలకుర్తి, నవంబరు 28 ప్రభాతవార్త :



నేడు జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నవీన్‌కుమార్ మాట్లాడుతూ జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో నేడు (శుక్రవారం) ఉదయం 10గంటలకు నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమానికి పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు, యూత్‌నాయకులు, సోషల్‌మీడియా నాయకులు, మహిళా నాయకురాలు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొని మండలంలోని పార్టీ కార్యాలయం నుంచి అందరు కలిసి ర్యాలీగా జనగామ జిల్లా పార్టీ కార్యాలయంకు వెళ్లి జరగబోయే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎస్‌సి ఎస్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు కదుదల కరుణాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కడారి పాపారావు, మహేందర్‌నాయక్, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని అయ్యంగారిపల్లె, ముత్తారం, గ్రామపంచాయతీల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను తనిఖీ చేసి ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా.? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని ప్రతీరోజు పరిశీలిస్తున్నారా.. సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి వివరాలు అడిగారు. ఈ క్రమంలో స్పందిస్తూ ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్‌లోనమోదు చేసునతన్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని కూడా ప్రతీరోజు పరిశీలించి కావాల్సిన తేమశాతానికి రాగానే కాంటా



పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠినచర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ రైతుపేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ల పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి కాగానే ఆదేరోజు మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువరోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంతమంది ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేస్తున్నారు.. ఎవరెవరు ఎన్నెన్ని ఫార్మ్‌లను పూర్తి చేశారని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డేటాఎంట్రీని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఉదయమే మొదలు పెట్టాలని, ప్రతీ ఒక్కరు కనీసం రోజుకు 50వరకు ఫార్మ్‌లను నమోదు చేయాలని, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే టంకు పెట్టెలో భద్రపరిచిన సర్వే ఫార్మ్‌లను తనిఖీచేసి ఎన్యుమరేషన్ బ్లాక్‌ల వారీగా ఫార్మ్‌లను డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు ఇవ్వాలని సూచించారు. డేటా ఎంట్రీ పూర్తికాగానే మళ్లీ జాగ్రత్తగా వాటిని భద్రపరచాలన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

పాలకుర్తి, నవంబరు 28 ప్రభాతవార్త : మండలంలోని వావిలాల గ్రామంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు. దీనిలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని శీలా వైష్ణవి ప్రథమస్థానం పొంది రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డీఈవో రమేష్, డీసీఈబి సెక్రటరీ చంద్రభాను విద్యార్థిని ని అభినందించారు. అలాగే మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, డా.కల్నల్ భిక్షపతి, రాపాక సత్యనారాయణ, తీగారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అభినందించారు. ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొనుకటి రాణి విద్యార్థిని ని అభినందించారు.

# అరుణోదయ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని నర్సంపేటలోని న్యూడెమాక్రసీ కార్యాలయంలో గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ నాయకులు బద్దుల పావన్న మాట్లాడుతూ 8 డిసెంబర్ 2024న నర్సంపేటలో జరిగే కౌన్సిల్‌కు పెద్ద ఎత్తున ప్రజలు ప్రజా కళాకారులు తరలిరావాలని కోరారు. కొట్లాడి సాధించిన తెలంగాణలో పాటే ఒక ఆయుధంగా ధూంధాం కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర పోషించిందనీ, దేశంలో రాష్ట్రంలో జరిగిన అనేక కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావి పోరాటాలలో అనేక సమస్యలను పాట ఎలుగెత్తి చాటిందన్నారు. అంతే కాకుండా కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కళాకారులపై, సాహితివేత్తలపై, రచయితలపై ఉద్యమకారులపై మోపిన అక్రమ కేసులను తక్షణమే వెనక్కి తీసుకోవాలన్ని ప్రభుత్వాన్ని కోరారు. దళిత, బహుజన, ఆదివాసీల సమస్యలపై అరుణోదయ గానం చేసిందన్నారు. మనువాద, భూస్వామ్య, సామ్రాజ్యవాద సంస్కృతిని ప్రతిఘటించాలన్నారు. ప్రజాకళలు, ప్రజా సాహిత్యాన్ని కాపాడాలన్నారు. అంతేగాకుండా నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రజా కళలను ఆదరించడం లేదని, ప్రజాకళాకారులు తమ పొట్ట చేతపట్టుకొని వీధుల్లో తిరుగుతున్నారని, వారికి సరైన గుర్తింపును, ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. అరుణోదయ తన నాలుగు దశాబ్దాల ప్రయాణంలో ఎన్నో త్యాగాలు చేసిందని, ప్రజల సమస్యలపై గానం చేసిందని, ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలిచిందని అన్నారు. అరుణోదయ, తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని కోరారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిల సౌకర్యార్థం ఎంపవరింగ్ గర్ల్ స్టూడెంట్ విత్ బైస్కిల్స్ వారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థినిలకు రోటరీ క్లబ్ కెబిన్ డైరెక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో గురువారం అందించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమం కోసం దాతలు ముందుకు రావడం ఎంతో గర్వకారణం అన్నారు.ఇలాంటి అవకాశాన్ని విద్యార్థినిలు వినియోగించుకొని విద్యారంగంలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు పెరుగు శ్రీనివాస్, జయప్రకాష్, శ్రీదేవి, రమేష్, నాగమణి, అశోక్, జావెద్ అలీ పాల్గొని శ్రీనివాసులుని అభినందించారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోలు త్వరితగతిన వేగవంతం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు.గురువారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌ను ఎంసిపిఐయు నాయకులతో కలిసి సందర్శించారు.అనంతరం రైతుల సమస్యలతో కూడిన వినతిపత్రం మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలరోజుల నుండి మార్కెట్లో ధాన్యాన్ని పోసుకున్న రైతులకు ఇప్పటివరకు కొనుగోళ్లు చేపట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు తేమ పేరుతో కొనుగోళ్లు నిలిపివేద,మరోవైపు గన్ని బస్తాల కొరతతో కొనుగోలు చేపట్టడం లేదని రైతులు వాపోయారు.అదేవిధంగా ప్రకృతి వైపరిత్యాల వల్ల వర్షాలు సంభవిస్తే ధాన్యాన్ని కాపాడుకోవడానికి టార్పాలిన్ పరదాలు కూడా అందుబాటులో లేవని రైతులు ఆవేదన చెందుతున్నారని వారు చెప్పారు.తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్, ఎంసిపిఐయు పట్టణ నాయకులు బైరబోయిన నరసన్న, విద్యార్థి సంఘం నాయకురాలు గణిపాక బిందు ఎండి పాషా, యువరైతు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలి

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలని టిఆర్‌యుఎస్ నాయకులు అన్నారు.గురువారం నర్సంపేట మండల తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి(టిఆర్‌యుఎస్) సమావేశం జరిగింది.ఈ యొక్క సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అనేక ఉద్యమాలలో కష్ట నష్టాలకు ఒర్చి ఉద్యమాలు చేసిన ఉద్యమకారులు టిఆర్‌యుఎస్ కమిటీని ఏర్పాటు చేయడంలో భాగంగా నర్సంపేట టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మచ్చిక నర్సయ్య గౌడ్(ఉద్యమకారుల డివిజన్ బాధ్యులు) ఆదేవిధంగా తెరాస మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దార్ల రమాదేవి, పులిగిల్ల యాదగిరి, పట్టణ అధ్యక్షులు అప్పాల సుదర్శన్, మెడిద శ్రీనివాస్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల కమిటీని ఎన్నుకున్నారు.నర్సంపేట మండల కమిటీ అధ్యక్షులు జమాండ్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారుల హామీలను తక్షణమే నెరవేర్చాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎండి చాంద్ పాషా, కోతి చలం, కృష్ణ, ఎండి జాఫర్, పెరుమాండ్ల కట్టస్వామి, జాటో భీమ్లానాయక్, తనుగుల సుధాకర్, బానోతు లక్ష్మణ్, గాదగోని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## సోషల్‌మీడియాలో తప్పుడు సమాచారంపై కఠిన చర్యలు

-ఎస్ఐ రాజేష్‌రెడ్డి

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



ఒకరి మనోభావాలు దెబ్బతీసేలా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఇచ్చే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి అన్నారు. ఇటీవల వాట్సాప్ సోషల్‌మీడియాల్లో వస్తున్న ఫేక్ సమాచారాన్ని కట్టడి చేసే చర్యల్లో భాగంగా ఎస్ఐ పలు హెచ్చరికలు జారీ చేశారు. మత, రాజకీయ విద్వేశాలు చేయడం చట్టరిత్యా నేరమన్నారు. తెలిసి తెలియని సమాచారాన్ని వాట్సాప్ గ్రూప్‌లో చేయవద్దన్నారు. గ్రూపులలో ఫార్వర్డ్ చేసిన వ్యక్తులతో పాటు గ్రూప్ అడ్మిన్లు సైతం అప్రమత్తంగాఉండాలన్నారు. అలాంటి నకిలీ సమాచారాన్ని గ్రూప్ అడ్మిన్లు తొలగించాలన్నారు. ఇంకా ఇలానే వ్యవహరిస్తే గ్రూప్‌లో మెసేజ్‌లు పెట్టిన వ్యక్తులతో పాటు అడ్మిన్లపైన చట్టరిత్య చర్యలు ఉంటాయన్నారు. ఇదే కాకుండా చట్టాలను అతిక్రమించడం, ప్రజాప్రతినిధులను అగౌరవ పరిచేలా మాట్లాడిన, వ్యవహరించినా అందుకు బాధ్యులపై క్రిమినల్ కేసులు ఉంటాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు గ్రూపులు నడువాలని హెచ్చరించారు.

## పాత్‌ఫైండర్ విద్యార్థికి ఘన సన్మానం

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని పాత్‌ఫైండర్ హైస్కూల్ పాఠశాల విద్యార్థి మాటేటి వంశీకృష్ణ ఈ నెల 24న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలలో 100 కేజీల విభాగంలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన వంశీకృష్ణ పాత్‌ఫైండర్ హైస్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ గోనెల రజిత బిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో ఉత్తమ స్థాయికి ఎదగాలని, క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని వారు ఆకాంక్షించరు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

దుగ్గొండి, నవంబర్ 28, ప్రభాతవార్త



షాపు యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడీఏ అనురాధ అన్నారు. మండలంలోని గిర్నిబావి, నాచినపల్లి, మల్లంపల్లి గ్రామాల్లో గురువారం విత్తన ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలు, ఎరువులు అమ్మితే తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. అనంతరం స్టాక్ గదులను బిల్లులను పరిశీలించారు. షాపుల ముందు ధరల పట్టిక రాయాలన్నారు. అనంతరం మందపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద కొనుగోలు చేసిన వెంటనే రైతుల అకౌంట్‌లో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. ఏఈవో విజయ్‌కుమార్, సొసైటి సిబ్బంది రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో గురువారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవ రత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానం దాతలుగా గొర్నెపల్లి కృష్ణమూర్తి కుమారులు శ్రీనివాస్ విజయలక్ష్మీ, నరహరి స్వాతిరెడ్డి రాజేందర్ రెడ్డి ,అభ్యాస్ పాఠశాల నర్సంపేట పుల్లూరి పద్మసదానందం శ్రీరామ్ మౌనిక శ్రీకాంత్‌లు ఆలయంలో అర్చకులు తివారి ప్రాన్స్‌ల పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో పడిఎట్లపై జ్యోతులు వెలిగిస్తూ మలాదార స్వాములకు నేవైద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాన్నదానం ఘనంగా నిర్వహించగా మహిళ వివాహితులు సంతానం కోసం బిక్ష స్వీకరిస్తున్న కన్నె స్వాముల దగ్గర కొంగులో పచ్చటి ఆకులో బిక్ష స్వీకరించారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, ఆలయ అధ్యక్షులు సైప సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బీరం రవీందర్‌రెడ్డి, శ్రీరాం కిరణ్, పాలకుర్తి శ్రీనివాస్, వజినపల్లి శ్రీను, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల ఆజు, శ్రీరాముల కార్తిక్, భరత్‌స్వామి, గిరగాని దుర్గేష్‌గౌడ్, సతీష్‌స్వామిలతో పాటు ఆలయ గురుస్వాములు అర్చకులు, గందె సంజీవరావు, గుమస్తా దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, బీరం నాగిరెడ్డి, దేశి సాయిపటేల్, దాతల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**



*భూపాలపల్లి క్రైమ్, నవంబర్ 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పోలీసు అధికారులకు ఎస్పి గారు దిశానిర్దేశం చేశారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల విచారణను త్వరగా పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతీ కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకుని విధులు నిర్వహించాలన్నారు. దొంగతనాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, చోరీ కేసుల్లో అన్ని కోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి, సొత్తును రాబట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), ప్రమాదాల నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, జిల్లా పరిధిలోని సీఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు

*టేకుమట్ల.నవంబర్28(ప్రభాతవార్త :*



టేకుమట్ల మండల కేంద్రంలో సామాజిక తత్వవేత్త, ఉద్యమ కారుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కోటగిరి సతీష్ గౌడ్ నాయకులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప నాయకుడు పూలే అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రగతి భవన్ పేరు మార్చి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసి పూలే గారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు సంగీ రవి,పెరుమ్మాండ్ల మొగిలి,మండల నాయకులు కోయల చిరంజీవి,ఎలాబోయిన రాజేందర్,వంగ నరేష్,కోరే చందు,మండల యూత్ అధ్యక్షుడు నూనేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాను మరణిస్తూ...

### ఇద్దరి అందులకు చూపు నేత్ర వైద్య విద్యకు తోడ్పాటు

### రూపిరెడ్డిపల్లి లో 80 ఏళ్ల వృద్ధిడి అవయవ దానం

*ప్రభాతవార్త, రేగొండ :*



తాను మరణిస్తూ ఇద్దరి అందులకు చూపునిచ్చాడు ఓ వృద్ధుడు. అంతేకాకుండా వైద్య విద్యకు తన శరీరాన్ని దానం చేసి తోడ్పాటు అయ్యాడు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్నాటి శంకరయ్య ( 80 ) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుమారులు రాజేందర్, మార్కండేయ, శ్రీనివాస్, కూతురు అరుణ నేత్రదానం చేసేందుకు ముందుకు రావడంతో తెలంగాణ నేత్ర శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్, నేత్ర సేకరణ నిపుణులు నరేందర్ మృతుని నేత్రాలు సేకరించారు. అనంతరం నేత్రదానం చేసినట్టు సర్టిఫికెట్ ను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. సామాజిక బాధ్యత, సేవా దృక్పథంతో నేత్రదానం, వైద్య విద్యకు తోడ్పాటు అందించిన మృతుని కుటుంబ సభ్యులకు అసోసియేషన్ వారు, వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం మహాదానం, అందరం నేత్రదానంపై అవగాహన కలిగి ఉండి, సామాజిక బాధ్యతగా భావించి నేత్రదానం చేద్దామని అసోసియేషన్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మృతుని బంధుమిత్రులు రమేష్, మల్లిక్, పల్నాటి శ్రీనివాస్, కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేటీకే ఓసి త్రీ ఫీట్ సెక్రెటరీగా తోటపల్లి వైకుంఠం నియామకం

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేటీకే ఓసి 3 ఫిట్ సెక్రెటరీగా తోటపల్లి వైకుంఠం (ఈపి ఆపరేటర్) గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజ్ సెక్రెటరీ దేవరకొండ మధు, బ్రాంచ్ సెక్రెటరీ బాషనపల్లి కుమార్, ఫిట్ సెక్రెటరీలు కాగితపు సురేష్, నరేష్ నేత, సంపత్ కుమార్, నాయకులు, ముస్కే లక్ష్మణ్, సుంకరి గోవర్ధన్, లింగాల ప్రవీణ్ కుమార్ ,కె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సామాజ సమానత్వం కోసం పోరాడిన మహాయోధుడు జ్యోతిరావు పూలే

### ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య

*చిట్యాల, నవంబర్ 28 ప్రభాత వార్త :*



సామాజిక సమానత్వం కోసం పోరాటం చేసిన మహా యోధుడు జ్యోతిరావు పూలే అని ఏ వై ఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏ వై.ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ వైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. 19వ శతాబ్దపు చీకటి రోజుల్లో బ్రాహ్మణీయ కృతత్వపు కోరల్లో చిక్కుకున్న అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి కృషి చేశారని గుర్తు చేశారు. అగ్రకులాల దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా, అట్టడుగు వర్గాలకు సామాజిక స్పృహ కల్పించి వారిలో చైతన్యం నింపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రధానంగా స్త్రీ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి అతని భార్య సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేయించిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. అతని ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మ్యాదరి సునీల్, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, సహాయ కార్యదర్శి కనకం తిరుపతి, నాయకులు పుల్ల ప్రతాప్, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, ఆరపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వే సీడింగ్ పనిని పరిశీలించిన జిఎం

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ఉప్పల్ రైల్వే సీడింగ్ పనులను గురువారం పరిశీలించారు. సింగరేణి సంస్థ ఏర్పాటు చేయనున్న తొమ్మిది ఎకరాల్లో కూలి యార్డును పరిశీలన చేయడం జరిగింది. ఆయన వెంట క్వాలిటీ మేనేజర్ కుమారస్వామి ,సెక్రెటరీ మురళీమోహన్, ఇంజనీర్ శ్రీధర్ పాల్గొన్నారు



## కార్మిక సమస్యలపై సీఅండ్ఎండికిఐఎన్‌టియుసి వినతి పత్రం

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ సంస్థ సీ అండ్ ఎం డి ఎన్ బలరాం కు ఐ ఎన్ టి సి సెక్రటరీ జనరల్ హైదరాబాదులో వినతిపత్రం అందజేసినట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్ తెలిపారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సింగరేణి సిఎండీ శ్రీ బలరాం గారిని కలిసివలు సింగరేణి కార్మిక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతన కమిటీ చైర్ మెన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ శ్రీ బి జనక్ ప్రసాద్ సింగరేణిలో చాలా కాలంగా పెడింగ్ లో ఉన్న పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రధానంగా ప్రమోషన్స్ సర్వే డిపార్ట్మెంట్ స్టాఫ్, కెమిస్ట్రీ (క్వాలిటీ డిపార్ట్మెంట్), ఫారెస్ట్ , పారామెడికల్ స్టాఫ్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్ వర్క్ షాప్, క్లర్క్ లు ఇతరత్రా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. స్పెషల్ రిక్వైర్మెంట్. ఏపీ.ఆపరేటర్ గ్రేడ్ డీనుండి సి , సి నుండి బి, బి నుండి ఏ కు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని, మిషన్ మైనింగ్ లో ఓసీపీ లో పనిచేస్తున్న ఫిట్టర్ లకు ఎలక్ట్రిషన్ లకు హెల్పర్ లను ఇవ్వాలని, విజిలెన్స్ కేసుల పేరిట కార్మికులను వేదించడం మానుకోవాలని, పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ కేసులను త్వరగా పూర్తి చేసి ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అన్ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్ టెక్నిషన్స్ , ఈ పి ఆపరేటర్ లకు సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని, వారికి వేజ్ ప్రొటేషన్ కల్పించి సేమ్ గ్రేడ్ ఇవ్వాలని, డిస్మెస్ అయినా జే ఎన్ ఈ టి మరియు ఇతర డిస్మెషియో వారికి ఒక్కసారి ఉద్యోగ అవకాశం కల్పించాలని, సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ ఓసీపీ ల లో కొత్త ఇన్సెంటివ్ స్కీం అమలు చేయాలని కోరారు. 2000 వేల ర్యాంక్ లోపు వచ్చిన కార్మిక పిల్లలు 57 మంది కి స్కాలర్ షిప్ ఇవ్వాలని, వారికి ఇచ్చే స్కాలర్ షిప్ 50,000/నెలకు పెంచాలని కోరారు. రామగుండం లోని మెడికల్ కాలేజ్ లో 25 శాతం ఎంబీబీఎస్ సీట్స్ సింగరేణి కార్మికుల పిల్లలకి ఇవ్వాలని, సింగరేణి సంస్థ ద్వారా నడిచే క్యాంటీన్ లు ప్రైవేట్ వారికి ఇవ్వడం వలన న్యాణ్యమైన ఆహార పదార్థాలు అందడం లేదని, సింగరేణి సంస్థ నే క్యాంటీన్ల నడిపించాలని, ప్రతి కార్మికునికి ప్రతి రోజు 25/రూపాయలు అల్పాహారం అలవెన్స్ కట్టించాలని, నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి తీయాలని కోరారు.

# పనిచేసే చోట నివాసముండని ఉద్యోగులు

**-ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

బయ్యారం,నవంబర్28,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారిదే కీలకపాత్ర. అయితే వారే నిబంధనలకు పాతరేస్తున్నారు. మండలంలోని కొందరు ఉద్యోగులు ఉద్యోగం చేసే ఒక చోటు నివాసం ఉండేది మరోచోట. దీంతో సమయపాలన పాటించకపోవడంతో పనులు కావాట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఉద్యోగులు పనిచేసే చోటనే నివాసం ఉండాలనే నిబంధన విదించినప్పటికీ ఆ నిబంధనలు పాటించే వారే కరువైయ్యారు. బయ్యారం మండలవ్యాప్తంగా సకాగానికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో లేకపోవంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుండి కార్యాలయాలకు వచ్చి అధికారులు ఎప్పుడు



వస్తారో అని ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**-ఆలస్యంగా రావడం.. తొందరగా వెళ్లడం:**

ఇతర ప్రాంతాల్లో నివాసం ఉండే అధికారులు సమయానికి కార్యాలయాలకు రాలేకపోతున్నారు. మండలంలోని రెవెన్యూ, మండల ప్రజాపరిషత్, వైద్య, వెటర్నరీ, విద్యా, వ్యవసాయం ఇతర ప్రభుత్వ శాఖలకు చెందిన కొందరు ఉద్యోగులు రవాణా సౌకర్యం సక్రమంగా లేదన్న సాకుతో వెళ్లాల్సిన సమయం కంటే ముందుగానే వెళ్తున్నారు. దీంతో పని నిమిత్తం ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. కార్యాలయాలకు ఉద్యోగులు, పాఠశాలలకు ఉపాద్యాయులు సమయానికి రావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

**-ఏజెన్సీ అలవెన్సులు.. ఇంటి అద్దెలు స్వాహా..**

ప్రభుత్వ ఉద్యోగులకు వారి హోదాలకు అనుగుణంగా ప్రభుత్వం వేలాది రూపాయలు ఇంటి అద్దె రూపంలో చెల్లిస్తుంది. కొందరు ఉద్యోగులు స్థానికంగా ఉంటున్నట్లు రుజువులు చూపిస్తున్నా వాస్తవానికి చాలామంది అధికారులు పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. దీంతో అధికమొత్తంలో ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి మండలంలోని ఉద్యోగులు పనిచేసే చోటే నివాసం ఉండేలా, నిర్ణీత సమయాల్లో విధులకు సక్రమంగా హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## జాబ్ మేళా

మహబూబాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:



జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ కంపెనీ యందు ఫీల్డ్ స్టాఫ్, మార్కెటింగ్ సెల్స్ ఆఫీసర్‌గా జిల్లా పరిధిలో పనిచేయుటకు ఈ నెల 30న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన వారు ఈ నెల 30న ఐడిఓసిలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో రూం. నెంబర్ 25లో జరిగే జాబ్‌మేళాకు తమ బయోడేటాతో పాటు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత కాపీలు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలతో హాజరుకావాలని తెలిపారు.

## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిస్తాం

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,నవంబర్28,ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిస్తామని గిరిజన సామాజిక చైతన్య వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం పూలే వర్ధంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ వెంకన్ననాయక్, రాష్ట్ర నాయకులు సురేష్‌నాయక్, సంఘం జిల్లా అధ్యక్షులు నందులాల్‌నాయక్, బోడ సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**-సీరోలులో:** జిల్లాలోని సీరోలు మండలం కొత్తూరుసి ప్రభుత్వ పాఠశాలలో హెచ్.ఎం సింగం మనోహర్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించగా కిషన్‌నాయక్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశంలో మొదటగా మహిళల కోసం విద్యను అందించి, బడుగు బలహీన వర్గాల్లో సామాజిక మార్పు, స్వేచ్ఛ, సమానత్వం కోసం తన సతీమని సావిత్రిబాయిపూలే జీవితాంతం కృషిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూలే వర్ధంతి వేడుకలు

బయ్యారం,నవంబర్28,ప్రభాతవార్త: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మజ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నరేంద్రరాజు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువు లేకపోతే జ్ఞానం రాదని, జ్ఞానం లేకపోతే నైతిక విలువలు ఉండవని నైతిక విలువలేకపోతే అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు అందరికి చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ కె.సంతోష్, అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పదొవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణి

మహబూబాబాద్,నవంబర్28,ప్రభాతవార్త:



మండలంలోని మాధవపురం ఉన్నత పాఠశాలలో గురువారం నుండి మార్చిలో జరిగే వార్షిక పరీక్షల వరకు పదొవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు, పాఠశాల ప్రధానోపాద్యాయులు సంకా బద్రినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి 10/10జీపిఏ సాదించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం స్నేహలత, సుజాత, నాగయ్య, రమాదేవి, పరమాత్మచారి, బాబురెడ్డి, సౌభాగ్య, హైమావతి, మమత, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-వైద్యాధికారి డాక్టర్ రవి**


మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త:



గ్రామాలతో పాటు మండలాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. గురువారం మండలం లోని బుర్హాన్‌పురంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరంలో 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాదులకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, పంచాయతీ కార్యదర్శి సుమలత, సూపర్‌వైజర్ లక్ష్మికుమారి, కృష్ణ, లలిత, వీరన్న, వెంకటరమణ, ఉపేంద్ర, ఉపేంద్ర, గ్రూప్ లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలేకు ఘననివాళి

మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త:



మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక విశ్రాంతి భవన్‌లో బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు అలువాల ఉమేష్‌చందర్, సాయి, చరణ్‌పటేల్, ముస్తాఫా, శ్రావణ్, ప్రభాకర్, వెంకన్న, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాడిన మహాత్మ జ్యోతిబా పూలే

మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్28,ప్రభాతవార్త:



అణగారిన వర్గాల అభ్యున్నతికై మహాత్మ జ్యోతిబా పూలే నిరంతరం పోరాడాడని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫీ, టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్‌లు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి చదువు యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పిన యోధుడు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల జెఏసి చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్, శ్రీనివాస్, కొప్పు ప్రసాద్, శ్రీనివాస్, గణేష్, సురేష్, వీరన్న, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు, హెల్పర్లు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు, బియ్యం,పప్పు, నూనె, పాల నిల్వలను, పిల్లల బరువును పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు అంగన్వాడి కేంద్రాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి, హెల్పర్ ఆర్.మాధవి, లబ్ధిదారులు మౌనిక, లక్ష్మి, స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,నవంబర్28,ప్రభాతవార్త:



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో యూనియన్ బ్యాంకులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ అలెగ్జాండర్ తెలిపారు. గురువారం బ్యాంకులో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కేంద్రాల్లో సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలను సెల్‌నెంబర్:7780737122నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైదం దేవేందర్**

ప్రభాతవార్త,నరసింహులపేట



హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎంపీ మాలోతు కవిత ఆదేశాల మేరకు నేడు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే దీక్ష దివస్ కార్యక్రమానికి మండలంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి రమేష్ ఎండి కాజామయ్య దాస రోజు వెంకటేశ్వర్లు మిరియాల వెంకన్న కర్ల నాగన్న రామన్న గౌడ్ ఎండి మదర్ తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై అవగాహన సదస్సు

**రూరల్ సీఐ సర్వయ్య**

ఇనుగుర్తి, ప్రభాతవార్త నవంబర్ 28



విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు మూఢనమ్మకాలపై అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందిస్తారని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య అన్నారు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జి జయశ్రీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉన్నత సమాజాన్ని తయారు చేయడానికి దోహదపడుతుందని విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యం ఎంచుకొని ఆ లక్ష్యాన్ని చేరేవరకు పట్టు వదలకుండా చదువుకోవాలని నాతో పాటు మీకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ బడులలోనే చదువుకొని ఈ స్థాయికి వచ్చామని చిన్న చిన్న విషయాలకు భయపడకుండా మానసికంగా దృఢంగా ఉండాలని నిమ్మకాయలపై పసుపు చల్లితే భయపడే రోజులు పోయాయని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు గుర్తుతెలియని వ్యక్తులతో మాట్లాడవద్దని మీ తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లకు ఓటిపి నెంబర్లు వస్తే అవతలి వ్యక్తికి ఆ నెంబర్లు చెప్పవద్దని అలా చెబితే ఎకౌంట్లో ఉన్న డబ్బులు సైబర్ నేరగాళ్లు తస్కరిస్తారని అలా జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు డయల్ చేస్తే ఆ డబ్బులు హోల్డ్ లో ఉంటాయని విద్యార్థులకు సీఐ తెలిపారు అనంతరం వెస్ట్ బెంగాల్ లోని కలకత్తాలో జరిగిన నేషనల్ చెస్ పోటీల్ పాల్గొన్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రవళిక ను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు, పోలీస్ సిబ్బంది,వైస్ ప్రిన్సిపల్ ఆర్ ఆశాకుమారి, స్వప్న,ఉపాధ్యాయుల బృందం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నరసింహుల పేట,ప్రభాతవార్త

కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు రామన్న గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు సిరోలు గ్రామంలో గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గాడి పెల్లి రవి గుండ గాని వెంకన్న గడ్డం యాకన్న దొనకని ఉపేందర్ గాడి పెల్లి రమేష్ శ్యాము లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## బహుజన ధిక్కార దార్శనీకుడు జ్యోతిరావు పూలే

నరసింహుల పేట,ప్రభాతవార్త



వెనకబడ్డ అణచివేయబడ్డ కులాల మార్గదర్శకులు అణగారిన ప్రజల హక్కుల కోసం జీవితాలను త్యాగం చేసిన ఆదర్శమూర్తులు కుల వివక్షకు గురై దాన్ని రూపు మాపడానికి కొత్త బాటలు పరిచిన మహనీయులు జ్యోతిరావు పూలే అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు. పూలే 134 వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కురంది సురేష్ శివ ఉప్పలయ్య వెంకన్న నరేష్ సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

నర్సింహులపేట,ప్రభాతవార్త



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ప్రభుత్వం సరైన దృష్టి పెట్టకపోవడంతో ఫుడ్ పాయిజన్తో పాటు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనేవిద్యాశాఖ మంత్రినికేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. పటేల్ రామన్న, రేఖ శీను, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల ఉచిత వైద్య శిబిరం

ఇనుగుర్తి ప్రభాతవార్త, నవంబర్ 28



మండలంలోని కోమటిపల్లి గ్రామంలో పాడిపశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్సా శిబిరం గురువారం నిర్వహించారు ఈ శిబిరంలో 48 గేదెలకు గర్భకోశ వ్యాధులను గుర్తించి చికిత్స అందించారు అలాగే 42 దూడలకు నట్టల మందు వేశారు 21 పశువులకు ఇతర వ్యాధులకు సంబంధించిన చికిత్స నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం రవీందర్,మండల పశువైద్యాధికారి విజయ్ కేసముద్రం పశువైద్యాధికారి రఘు, గోపాలమిత్ర సూపర్వైజర్ ఏకాంబరం సుధాకర్, ఉప్పలయ్య, సుభాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు పై హర్షం

**జిల్లా ప్రచార కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్**

ఇనుగుర్తి ప్రభాతవార్త నవంబర్ 28



మండల కేంద్రానికి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడంపై జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందని కార్యాలయాల ఏర్పాటుకు సహకరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి వారు మండల ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

# తొర్రూరు వార్త

## తరలింపునకు లారీలను సరిపడా సమకూర్చాలి

నెల్లికుదురు,నవంబర్ 28, ప్రభాతవార్త



కొనుగోలు చేస్తున్న కాంటాలు పెట్టిన ధాన్యమును తరలించడానికి లారీలను కేటాయించి త్వరితగతిన మిల్లుకు తరలించి రైతులను నష్టం కాకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెల్లికుదురు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని తొందరగా కాంటాలు నిర్వహించి నింపిన బస్తాలను తరలించడంలో లారీల లోపం ఉండటం వలన వాతావరణం అనుకూలించకపోతే వర్షాలు వస్తే కాంటాలు అయిన రైతుల బస్తాలు నష్టం జరుగుతాయని అందుకని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రత్యేక దృష్టి పెట్టి లారీలను సమకూర్చి రైతులకు నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ బాణాల యాకయ్య రాజు వెంకటయ్య కొమరయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల సంఖ్యకు రిజర్వేషన్ అమలు చేయాలి

నెల్లికుదురు నవంబర్ 28 ప్రభాతవార్త

బీసీలకు మేం ఎంతో మాకు అంత రిజర్వేషన్ కల్పిస్తూ,42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే రాజ్యాధికార దిశగా పోరాడుతామని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్రకార్యదర్శి ముంజాలరాజేందర్ గౌడ్ అన్నారు. గురువారంమండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ లోబీసి రాజ్యాధికార సమితి మండలఇంచార్జ్ వరిపెల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేవర్ధంతి వేడుకలలో భాగంగాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించి, మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగారాష్ట్ర కార్యదర్శి రాజేందర్ గౌడ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండివీరేందర్ హాజరై బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులుగా వరిపల్లి ఉప్పలయ్యను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం మాట్లాడుతూజాతివివక్ష లేనిసమాజస్థాపన కోసంతన జీవితాన్నిఅంకితంచేసినమహనుభావు దు మహాత్మ జ్యోతిరావు పూలే అనికొనియాడారు.బీసీలకు జరిగే అన్యాయంపై పోరాడడానికి బీసీ రాజ్యాధికార సమితి ఏర్పడిందని అన్నారు.అంటేజీవో నెంబర్29, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్,కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం42 రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలోబీసీలు సుమారుగా 65 నుంచి 70 శాతంఉంటారని అలాంటి బీసీలకు 70 చట్టసభల్లో చోటు కేటాయింపులతోపాటుగాబీసీలకుమంత్రిత్వాలోటును కేటాయించాలని అన్నారు.శీతాకాల సమావేశాలలోఅగ్ర పార్టీలైన 26 పార్టీల అధ్యక్షులను కలిసిబీసీలకు జరగా అన్యాయాలను చర్చించి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిరాయనబోయిన వీరన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి కదుపుగంటి శ్రీధర్,జిల్లా యూత్ కార్యదర్శి పులిగిల్ల లింగేష్,జిల్లా సామాజిక నాయకులుడండం వెంకన్న,కుల సంఘాల నాయకులుపెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,కుమ్మరి కుంట్ల మోనేందర్,ఎం వెంకన్న,వి సంపత్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎహెచ్ఎస్‌లో జ్యోతీరావుపూలే వర్ధంతి

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

ప్రథమ సామాజిక ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే 134వ వర్ధంతిని గురువారం ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు స్థానిక గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత సమాజానికి జ్యోతిరావుపూలే అందించిన సేవలను, చేపటిన్టన సంఘ సంస్కరణ కార్యక్రమాల గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు



పార్నంది రామయ్యతో పాటు ఆ సంఘ ప్రతినిధులు మోకాళ్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, హెచ్ఎం సురేందర్‌రావు, బాలునాయక్, మల్లయ్య, అయిలబోయిన వీరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## మార్కెట్‌యార్డును సందర్శించిన డిఎస్పీ

*కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త*

కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేసారు. ధాన్యం కుప్పలను పరిశీలించారు. వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్‌కు గణనీయంగా వస్తున్నందున మార్కెట్ నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు, మార్కెట్‌లో శాంతిభద్రతల నిర్వహణ పట్ల స్థానిక పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రత్యేకహోదా కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, సిఐ సర్వయ్య,



ఎస్ఐ మురళీధర్‌రాజు, డైరెక్టర్లు చిదురాల వసంతరావు, ధనసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కస్తూర్బా విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా గాంధీ బాలికల గురుకులం విద్యార్థులకు అదే గ్రామూనికి చెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ స్టడీ మెటీరియల్ అందజేసారు. ఈ మేరకు గురువారం ఆ గురుకుల విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో 41 మంది ఎస్ఎస్‌సి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదవులకు సంబంధించి విద్యార్థులకు ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కాగా తమ గురుకులం బాలికలకు స్టడీ మెటీరియల్ అందజేసి సహకరించిన బుడిగె సతీష్‌గౌడ్‌ను ప్రత్యేకాధికారి సునీత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను, ఈసం గణేష్, గురుకులం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆదివాసీ లు పోరాడితేనే హక్కులు అమలు అవుతాయి.

*కొత్తగూడ నవంబర్ 28 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రము లోని ఆదివాసీ సమాజం తమకు భారత రాజ్యాంగం లో కల్పించ బడిన హక్కులు,చట్టాలు అమలు కావాలంటే క్షేత్ర స్థాయిలో ఉద్యమాలను కొనసాగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్ ఈ రోజు గురువారం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవర్ణములో మండల కన్వీనర్ ఈక విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా కేవలం ఆదివాసీలకు కేటాయించబడిందని ఇక్కడ ఆదివాసులు మాత్రమే నివాసం ఉండాలని భారత రాజ్యాంగం చెబుతుందని కానీ ఆదివాసీల ప్రాంతంలో వలస వాద గిర్జనేతరులు భూర్జువ రాజకీయ పార్టీల ముసుగులో ఈ ప్రాంతంలో ఇష్టాను సారంగా ఆదివాసీల పై పెత్తనం చెళాయి స్తున్నారని అదే విధంగా ఆదివాసుల హక్కులు,చట్టాలను కాలరాస్తూ ఆదివాసులను దోపిడీ చేస్తున్నారని అందుకే వలస వాదుల కుట్రలను ఎదురకునేందుకు ఆదివాసీలు తుడుందెబ్బ చేస్తున్న పోరాటం లో కలసి రావాలని అదే విధంగా రాష్ట్రము లో విభిన్న కులాల వారు ఏ హోదా లో ఉన్నా గాని వారి సామాజిక వర్గాలు కొనసాగిస్తున్న పోరాటం లో బహిరంగంగా ప్రత్యేక్షంగా వారి మద్దతును తెలుపుతున్నారని ఆదివాసీ ప్రజా ప్రతినిధులు మాత్రం తమ రాజకీయ భవిష్యత్ కోసం రాజకీయ పార్టీలలో పని చేస్తున్న వలస వాద గిర్జనేతరలకు బానిసలుగా మారి ఆదివాసీల ఉద్యమాలకు మద్దతు ప్రకటించడంలో వెనుకడుగు వేయడం ఆదివాసీల మనుగడకు గొడ్డలి పెట్టు అని తుడుందెబ్బ వభవిషత్ పోరాటం లో అలాంటి గుంటనక్కలకు సరైన గుణపాఠం తప్పదని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న తుడుందెబ్బ మహా సభల్ని విజయవంతం చేయాలనీ ఈ నెల 30వ తేదిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మహా సభ భద్రాద్రి కొత్తగూడెం లో జరగనుందని ఆ సభ విజయవంతం కోసం రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ఆ సభ ను జయప్రదం చేయాలనీ పిలునిచ్చారు కార్యక్రమం లో మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ అలెం జంపయ్య,నాయకులు బూర్క పవన్,పులసం శివకృష్ణ,బంగారి చరణ్ వట్టం కౌశిక్ సుశాంత్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు సాయిరాం

*కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త*




ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి హాకీ క్రీడాపోటీలకు కేసముద్రం జెడ్పీపై స్కూల్ విద్యార్థి బాదావత్ సాయిరాం ఎంపికైనట్లు ఆ పాఠశాల పిడి కొమ్ము రాజేందర్ తెలిపారు. రెండు మాసాల క్రితం నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి హాకీ క్రీడా పోటీలో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన సాయిరాం రాష్ట్ర క్రీడలకు ఎంపికయ్యారన్నారు. ఈ క్రమంలో ఈనెల 29 నుండి డిసెంబర్ 1 వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర హాకీ క్రీడల్లో సాయిరాం పాల్గొంటాడని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి సాయిరాంను పాఠశాల హెచ్ఎం బి రాజుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి

*కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త*



కేసముద్రం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని పూలే సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడి జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ శతాబ్దపు సంఘ సంస్కర్తల్లో రైతుల గురించి పోరాడిన ఏకైక సంస్కర్త జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్‌లు కన్న యాకయ్య, సట్ల నర్సయ్య, సిపిఎం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్నతో పాటు చాగంటి కిషన్, అల్పుగొండ సావిత్ర, నీరుటి జలంధర్, కెవిపిఎస్ నాయకుడు సోమారపు ఎల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ పాల్గొన్నారు.

## దీక్షాదివస్‌కు తరలిరావాలి

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 29న నిర్వహించనున్న దిక్షాదివస్ కార్యక్రమానికి మండలం నుండి పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ కోరారు. మహబూబాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఈ దీక్షా దివస్ కార్యక్రమం ఉంటుందని, మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మందకృష్ణమాదిగకు క్షమాపణ చెప్పాలి

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వికలాంగుల సంక్షేమశాఖ చైర్మన్ మార్తినేని వీరయ్య తన మాటలను వెనక్కు తీసుకొని క్షమాపణలు చెప్పాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్ చేసారు. వికలాంగుల సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తు దశలవారీ ఉద్యమం కొనసాగిస్తున్న మందకృష్ణమాదిగను నోటికొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటని, ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు వికలాంగులకు రూ.4016ల చేయూత పెన్షన్ అందుతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే అనేక సభల్లో మందకృష్ణమాదిగ అంటే తనకెంతో అభిమానమని చెప్పారని, అలాంటి వ్యక్తి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.

## గాయపడిన డ్రైవర్‌కు ఆర్థికసాయం

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం గ్రామానికి చెందిన డ్రైవర్ గుండగాని నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా గ్రానైట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనకు ఆర్థికసాయమందించారు. ఈమేరకు గురువారం ఆయన ఇంటికి వెళ్లి నరేష్‌ను పరామర్శించిన అసోసియేషన్ ప్రతినిధులు ఆయన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తమ వంతు సాయంగా రూ.30వేలు అందజేసారు. నరేష్‌కు ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.



## కొత్తగూడ లంలో మంత్రి పర్యటన

**ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీలో మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క**

*కొత్తగూడ నవంబర్ 28 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా... రేపు తేదీ నవంబర్ 29న ఉదయం 10:30కు కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగు విజయోత్సవ సభలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క వారు పాల్గొంటారు కావున మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ నాయకులు, మండల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మహిళలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పత్రిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచారు.

# మధ్య దళారులతో రైతులు మోసపోవద్దు

**-రైతులు ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించాలి**

**-మార్కెట్ కార్యదర్శి ఎం.డి షంషీర్**

*మహబూబాబాద్,నవంబర్28,(ప్రభాతవార్త):*



రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని నేరుగా మార్కెట్‌కు తరలించి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి ఎం.డి షంషీర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు ఆహర్నిశలు కష్టపడి పండించిన పంటను మధ్య దళారులను నమ్మి వారికి పంటను విక్రయించి నష్టపోకుండా రైతులు నేరుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు ధన్యాన్ని తరలించాలని సూచించారు. మార్కెట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా నేరుగా రైతు వద్ద నుండి లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మద్దతు ధర రూ.2300కేటాయించగా మార్కెట్‌లో మాత్రం సన్నరకం ధాన్యానికి హెచ్.ఎం.టి రకం ధాన్యం క్వింటాకు రూ.2662 పలుకగా జైశ్రీరామ్ ధాన్యం రకానికి క్వింటాకు రూ.2931 వరకు పలికిందన్నారు. దీంతో రైతుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ అవుతుందన్నారు. రైతు నుండి కొనుగోలు చేసిన వెంటనే సదరు వ్యాపారి అట్టి నగదును రైతుకు ఎలాంటి చార్జీలు లేకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఉదయం సమయంలో మార్కెట్‌కు సరుకును తరలిస్తే సాయంత్రం వరకు కాంటా కూడా పూర్తి అయి నగదుతో రైతు ఇంటికి వెళ్లవచ్చని తెలిపారు.

**-మల్యాల రైతు ఏర్పుల వెంకన్న:**

ఎండనకా వాననకా ఆరుగాలం కష్టించి పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకోస్తే ఇక్కడ సరైన స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో సరైన యార్డులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. యార్డు సరిపోకపోవడంతో ఖాళీ స్థలంలో ధాన్యం దించగా మేము కూర్చోవడానికి సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అంతేగాక అకాల వర్షాలు వస్తే కిందపోసిన ధాన్యం ముద్దవుతుందని వాపోయారు. ఈ సమస్య మార్కెట్‌కు వచ్చే ప్రతి రైతుకు ఉందని, చుట్టూ ప్రహరిగోడ లేక



కోతులు, పక్షులు, కుక్కల బెడద ఎక్కువై వాటిని కొట్టడానికి ఒక ధాన్యపు రాశికి ఇద్దరం మనుషులం ఉండాల్సి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మహబూబాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చే మాలాంటి రైతులు పడే బాధలు దృష్ట్యా మార్కెట్ యార్డును పెంచాలని కోరుతున్నారు. అదేవిధంగా మార్కెట్‌కు వచ్చే రైతులకు వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి

*నెక్కొండ, నవంబర్ 28, (ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి సెంటర్‌లో గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగించాలని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కులస్తులకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటుకు సహకరించిన దాతలైన పుట్టపాక యాదగిరి, కారింగుల సురేష్, మేడగోని వెంకటేశ్వర్లు విగ్రహ కమిటీ నిర్వాహకులు తాళ్లపల్లి చెన్నకేశవులు, గిరగాని శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, పలుసం పూర్ణచందర్, గౌడ సంఘం సొసైటి అధ్యక్షుడు కక్కెర్ల నాగయ్యను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిపిసిసి మెంబర్ రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి, మాదాటి శ్రీనివాస్‌గౌడ్, సొసైటి చైర్మన్ మారం రాము, బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్‌యాదవ్, రవీందర్‌రెడ్డి, దొనికెల సారంగం, సంఘం నాయకులు కక్కెర్ల ఐలయ్య, మాదాటి శ్రీనివాస్, గడ్డం ఆనందం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

*నర్సంపేట, నవంబర్ 28, (ప్రభాతవార్త*

జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని గురువారం జాతీయ బిసి సంఘం జిల్లా అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్ పాఖాల సెంటర్ సర్వాయి పాపన్న విగ్రహం ఎదుట పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వాలు ప్రలోభపెట్టి పదవులకు ఆశపడి పోకూడదని,బిసిలకు వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దని కోరారు.వివిధ కులాల బిసి నాయకులు తెలంగాణలోని అగ్రవర్ణాల పార్టీల జెండాలు విడిచి బిసి జెండాను పట్టి మన ఎజెండాను సాధించుకొని మన పాలన మనం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తీ రవి, డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేశం, పట్టణ ఉపాధ్యక్షులు చీర వెంకటనారాయణ, అధికార ప్రతినిధి పట్టణ గండు లింగయ్య, బైరి నాగరాజు, గండు సంతోష్, మాచర్ల ఐలుమల్లు, బుర్ర అశోక్, గండు రాము, కొండి రాజు, మొహేద్, రాజు, అశోక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో...

నెక్కొండ మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమంలో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాంకాల యాదగిరి హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే బాల్యంలో అనుభవించిన మనువాదుల కుల వివక్షత ఆలోచన వరుడిగా మార్చాయన్నారు.అణగారిన వర్గాలలో కుల నిర్మూలన దృక్పథాన్ని బోధించి అగ్రకుల వర్గానికి వ్యతిరేకంగా అట్టడుగు వర్గాలను సామాజిక విప్లవం దిశగా మేల్కొల్పిన తొలి సామాజిక విప్లవ చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి శ్రీనివాస్, భారతి, మండల మహిళా సమైక్య సంఘం అధ్యక్షురాలు మార్త లావణ్య, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం, సీసీలు శారద, వెంకటయ్య, ఏకాంబరం, ఎస్ఎన్ లావణ్య, శ్వేత, అరుణ, శ్రీలేఖ, సుభాషిణి, శోభ, వాణి, శారద, శ్యామ్, ఉపేందర్, శ్రీనివాస్, రాధిక, సుజాత, అనుష, సూర్య, స్వప్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

విద్యార్థులు సైబర్ క్రైమ్‌పై అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ సాయిరమణ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో గురువారం మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో జ్యోతిరావుపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తుపనియాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్‌ఫోన్ అవసరానికి మాత్రమే వాడాలన్నారు. దొంగతనాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు తక్షణమే ప్రజలందరికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్లా సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# మల్వార్ లో కలెక్టర్ పర్యటన..

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీల న..**

**అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక సమావేశం**

*మల్హార్ రావు, నవంబర్ 27, (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల మరియు పెద్ద తుండ్ల గ్రామాలలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత గల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచకుండా ట్యాగ్ చేసిన మిల్లులకు వెంటనే రవాణా చేయాలని అధి



కారులను ఆదేశించారు. 17 శాతం తేమ ఉంటే జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కల్లాల వద్ద ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఆదేశించారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. సన్న, దొడ్డు రకం కేంద్రాలు విడివిడిగా ఉండాలని, కలువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తనిఖీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డేటా సిబ్బందిని రోజుకు ఎన్ని ఫారాలు ఆన్లైన్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సర్వే సమగ్ర సమాచారం పూర్తిగా గోప్యతగా ఉండాలని బయటికి వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతర్జాతీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనం, సహకార సంఘ భవనాలను పరిశీలించి, త్వరితగతిన పనులు పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధి కారి వాల్యానాయక్, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యాం సుందర్, పిఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య , వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాష్ రావు,సొసైటీ సీఈఓ సంతోష్, మండల వ్యవసాయ అధికారిని శ్రీజ, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,నవంబర్28,(ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన విజయోత్స వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పంజాల ఆధ్వర్యంలోని బృందం ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రత్యేక వేషాధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టోప్పో, వీరబ్రహ్మచారి, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, ఎన్‌జీవో అధ్యక్షులు రఫి, టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, సిపిఒ సుబ్బారావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌రావు, డిడి సైదులు, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, నర్సింహస్వామి, మెప్మా డిఎంసి విజయ, ఆర్.ఐ కృష్ణప్రసాద్, సిఎల్ఆర్‌పి ఉమ ఆయాశాఖల అధికారులు, మెప్మా ఆర్.పిలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కమిటి ఏకగ్రీవం

### -అధ్యక్షులు సుందర్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా షరీఫ్

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*





తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల మహసభ జరిగింది. ఈసందర్బంగా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.మంగయ్య, జి.భద్రునాయక్,లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా వారి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం మండల నూతన కమిటిలో మండల అద్యక్షులుగా మాచర్ల సుందర్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఐ. షరీఫ్, ఉపాధ్యక్షులుగా కె.దేవేందర్, ఆర్థికకార్యదర్శి అబ్దుల్‌ఖదీర్, కార్యదర్శులుగా జె.సుశీల, జి.పూల్‌సింగ్, స్వర్ణలత, రాజేశ్వరీ,, అశ్వినివర్మలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా ఎన్నికల అధికారులు నూతన కమిటిచే ప్రమాణస్వీకారం చేయించారు. సంఘం సంక్షేమం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిత్యం కృషి చేస్తుందని సంఘం జిల్లా కార్యదర్శి మంగయ్య అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అద్యక్ష ప్రధానకార్యదర్శి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచి కెటాయించాన్నారు. సంఘం బలోపేతానికి, ఉపాద్యాయుల సమస్యల పరిష్కారంలో జిల్లా, రాష్ట్ర నాయకులతో సంప్రదింపులు జరిపి పరిష్కారంలో మావంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇటివల పదవీవిరమణ పొందిన జిల్లాపరిషత్ గోపాలపురం పాఠశాల పీజిహెచ్‌ఎం డి.పద్మను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంఘం జిలాన కార్యదర్శి జి.భద్రు, మండల యుటిఎఫ్ సభ్యులు సుబ్బారావు, మధు, రజిని, తదితరులున్నారు.

## పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*



మిర్చి పంటలలో యాజమాన్య పద్దతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటల దిగుబడులు పెంచుకొని అధిక లాభాలు గడించాలని మహబూ బాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మిర శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని మిర్చిపంటలను మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, మండల విస్థరణ అధికారులతో కలిసి సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మిర్చిపంటలో తెగులు నివారణకు కాపర్‌ఆక్సీ క్లోరైడ్ 3గ్రా.లు, లేదా కాపర్‌హైడ్రాక్సిడ్ 2గ్రా.లు ప్లాంటోమాసిన్‌తో కలిపి మొక్కల మొదల్లో పోయాలని, లేదా తీయోఫనాటే మెథయల్(రోకో) అనేమందును, లేదా మెటలాక్సిల్‌ను ప్లాంటోమైసిన్‌తో కలిపి గాని ట్రైకోడెర్మావిరిడి లనే జీవనియంత్రణ కారకాన్ని 10గ్రా.లు లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్లో పోయాలని సూచించారు. పూత, కాయదశల్లో యూరియా, పోటాష్ వంటి ఎరువులను మాత్రమే వాడాలని, కాంప్లెక్స్ ఎరువులను పైపాటుగా వాడరాదని, నల్లతామర పురుగు నివారణకు జిగురుపూసిన పసుపు, తెలుపు, నీలిరంగు అట్టాలను ఎకరాకు 20చొప్పున అమర్చుకోవాలని, వేపనూనే, డైఫెంతరన్‌ను పిచకారి చేయాలని పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల విస్థరణ అధికారిణి రాజ్యలక్ష్మి, రైతులు, తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడల్లో మెరిసిన మైనార్టీ విద్యార్థులు

*జనగామ టౌన్, నవంబరు 28 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింకానా గ్రౌండ్స్‌లో ఇటీవల నిర్వహించిన అండర్19 వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన తెలంగాన మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాలకు చెందిన ఎ.వీరారెడ్డి కాంస్యపథకం సాధించగా, మహ్మద్ యూనిస్ రజిత పథకం కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.రవీందర్, కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్‌బాబు, కోఆర్డినేటర్ ఐ.వీరస్వామి, పీడీ రాజు, వార్డెన్ సల్మాన్, అధ్యాపక బృందం మెడల్స్, ప్రశంసాపత్రాలను అందచేసి అభినందించారు.

## జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్‌టెస్ట్‌లో తృతీయ స్థానంలో నిర్మలా హైస్కూల్ చిన్నారులు

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*



మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్‌టెస్ట్‌లో ప్రధమస్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికైన మండల కేంద్రంలోని నిర్మలా హైస్కూల్ ప్రవేటు పాఠశాల చిన్నారులు చక్కటి ప్రతిభ కనబరిచి తృతీయస్థానంలో నిలిచారు. జిల్లా కేంద్రంలోని రవిచంద్ర కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో నిర్మలా హైస్కూల్ చిన్నారులు హేమంత్, నిఖిల్, అభిషేక్,లు ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచారు. అందుకు పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మెర్సి, ప్రిన్సిపాల్ సిస్టర్ జెన్సి, వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ జర్లిన్, ఉపాద్యాయులు హర్షంవ్యక్తం చేసి చిన్నారులను, చెకుముకి గైడ్ టీచర్ మాధురి, రవి, సహకరించిన ఉపాద్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు ప్రీణ్, నరేష్, జాబి, సీజ్జి, సిస్టర్ కొచ్చుతెరిసా, జీన, లెస్సి, శ్రీనివాస్, కళ్యాణి, శిరోమణి, నాగమాల, సరిత, శేఖర్, సురేందర్, కరుణ, రమణ, బంగారమ్మా, ఆక్సా, సౌందర్య, బాలస్వామి, పవన్, తదితరులున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

*జనగామ టౌన్, నవంబరు 28 ప్రభాతవార్త :*

జనగామ పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిదగోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ లు మాట్లాడుతూ ఐఎస్ఐ నాణ్యత ప్రమాణాలు పాటించని, అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేటు వాటర్‌ప్లాంట్లను వెంటనే సీజ్‌చేయాలని డిమాండ్‌చేశారు. జనగామ పట్టణానికి మంచినీటిని సప్లయ్ చేయడంకోసం చీటకోడూరు రిజర్వాయర్ వద్ద నిర్మించిన ఫిల్టర్ బెడ్‌ను ఆధునీకరించాలని కోరారు. ఈవిషయమై జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నిర్లక్ష్యం వీడి జనగామ పట్టణ ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించడం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్‌చెక్కు అందజేత

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*

ఇటివల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందిన మండల పరిధి గుంపెళ్ళగూడెం గ్రామంలోని బుడిగ జంగాల కాలనీకి చెందిన పేర్ల సరిత కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును సిపిఎం మండల పార్టి ఆద్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని మంగపతిరావు భవన్‌లో అందజేశారు. ఈసందర్బంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి మాట్లాడుతు ఉపాద్యాయ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా సిఎం రిలీఫ్‌ఫండ్ 25,500రూ.లు మంజూరు కావడం జరిగిందన్నారు. సిఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు కృషి చేసిన ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డికి వీరితో పాటు పార్టి నాయకులు, మృతురాలి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్‌స్టార్ యూత్, బ్లడ్‌డోనర్స్ క్లబ్ కన్వీనర్ చింతల కొండల్‌రావు, మండల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, అంటి వీరస్వామి, సంగు నాగేంద్ర పవన్‌కుమార్, వెంకటరెడ్డి, వంగూరి చందు, బాదితురాలి కుటుంబ సభ్యులు గంగారం, తదితరులున్నారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వార్గలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు అన్నారు. మహనీయుడు జ్యోతిరావు పూలే వర్థంతి సందర్బంగా సిపిఎం మండల పార్టి, కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో గురువారం వేర్వేరు కార్యక్రమాల్లో వర్థంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు వేర్వేరు కార్యక్రమాల్లో వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి మాట్లాడారు. సమాజంలోని సామాజిక, అసమానతలను వ్యతిరేకించి పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్దికి, వితంతు వివాహాల కోసం ఎంతో పోరాడి మహాత్మ అనేబిరుదును పొందిన మహనీయుడని కొనియాడారు. సావిత్రిబాయిని వివాహం చేసుకొని చదువుచెప్పించి ఉపాద్యాయ వృత్తిలో రాణింపిచేశారని ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నాయకులు నాగేంద్ర పవన్‌కుమార్, బాణోత్ హతిరాం, బాణోత్ సురేష్, యాకూబ్‌పాష, అశోక్, తదితరులున్నారు.

**గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ఘనంగా పూలే వర్థంతి:**

మహాత్మ జ్యోతిరావు పూలే వర్థంతి సందర్బంగా గురువారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాద్యాయులు సిద్దబోయిన జోగయ్య ఉపాద్యాయులతో కలిసి జ్యాతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అంటరానితనం, అణగారిన వర్గాలకు విద్యాసేవలు అందిస్తు సొంతగృహాన్ని విద్యాలయంగా మార్చారని, సతిమణి సావిత్రిబాయిని వివాహం చేసుకోగా దేశ మొట్టమొదటి మహిలా ఉపాద్యాయురాలిగా విద్యాసేవలందించారని, వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు ఎల్లయ్య, తాము, వీరన్న, హిరాసింగ్, దేవుల, హరిత, అలివేలు, సోనియా, రాజమణి, రజని, గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులున్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, నవంబరు 28 ప్రభాతవార్త :*

గురుకులాలలో విద్యార్థుల ఆత్మహత్యలపట్ల నిరసిస్తూ ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దంచేశారు. గురువారం జనగామ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ పాలకులు మారినా విద్యార్థుల పట్ల ప్రభుత్వ తీరుమాత్రం మారడం లేదన్నారు. గత ప్రభుత్వంలో ఏవిధంగా ఐతే గురుకులాలలో ఫుడ్‌పాయిజన్‌తో ఎందరో ప్రాణాలు కోల్పోయారని అదేవిధంగా ఈ ప్రభుత్వంలో కూడా విద్యార్థుల మరణాలు ఆగడం లేదని ఆరోపించారు. విద్యార్థులు తినే అన్నంకూడా నాణ్యతగా పెట్టలేని ఈ రాష్ట్ర ప్రభుత్వాలనుచూస్తుంటే సిగ్గుచేటుగా ఉందన్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులు వారి వారి ఇండ్లను వదిలి చదువుకొని భవిష్యత్‌ను తీర్చిదిద్దుకుందామని ఎన్నో ఆశలతో గురుకులాలలోకి వస్తే శవాలుగా మారి ఇంటికి పోవాల్సిన దుస్థితి చూస్తున్నామన్నారు. గురుకులాల్లో సీటు వస్తే చక్కగా చదువుకొని భవిష్యత్ మార్చుకోవచ్చు అనుకునే రోజు నుంచి బతికి బయటపడితే చాలు అనే స్థాయికి దిగజారిపోతుందన్నారు. ఒక ఘటన మరువకముందే మరొక ఘటన ఇలా ఇంకెంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా కూడా ప్రభుత్వం కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. ఈయొక్క ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి తెచ్చుకుని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్‌లో మెరుగైన వసతిని కల్పించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుపల్లి కార్తిక్, దేవులపల్లి నితీష్, వంశీ, మహేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చలగాటం అడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

*నవంబర్ 28 బాలసముద్రం :*

విద్యార్థుల ప్రాణాలతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం రోజున హనుమకొండలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి రాష్ట్రంలో గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ఒక ఎమ్మెల్యే కూడా మంత్రి కూడా ముఖ్యమంత్రి కూడా అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో వరుస ఘటనలతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతూ ప్రాణాలు పోతున్నాయి అన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కనీసానికి స్పందించడం కూడా లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్న వారి సమస్యలను పరిష్కరించేవారు లేరన్నారు. వారికి రక్షణ కరువైందన్నారు




రాష్ట్రంలో విద్యారంగానికి విద్య శాఖ మంత్రి లేక సంవత్సరం గడిచిపోయింది అన్నారు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్పందించి విద్యార్థుల మృతి పట్ల విచారణ జరిపించి మృతికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు విద్యార్థుల మృతికి ప్రభుత్వం మే బాధ్యత వహించాలన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సంక్షేమ హాస్టల్స్ కు కలెక్టర్లను ఎంక్వయిరీకి పంపించాలన్నారు, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఉద్యమాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, అరుణ్, అజయ్, మల్లేష్, మంద వికాస్, రాహుల్, సందీప్, రవి, రాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలేకుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్

*నవంబర్ 28, ప్రభాతవార్త బాలసముద్రం :*



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాయలంలో శుక్రవారం రోజున మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలే చిత్రపటానికి కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ గారు, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ గారు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ... అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాటుపడిన మహనీయుడు పూలే అని కొనియాడారు స్వాతంత్ర్యానికి మునుపే బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపేది చదువే అని చాటిచెప్పి, చదువులు చెప్పిన వ్యక్తి జ్యోతి బా పూలే అమ్మ సావిత్రీ బాయి పూలే సహితం మహిళల చదువుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. బీసీలు సంఘటితమై హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, డివిజన్ అధ్యక్షులు కోటి లింగం, నాయకులు వీరేందర్, ప్రవీణ్, రాజు, రాకేష్ యాదవ్, ప్రణయ్, శ్రీకాంత్, ఆర్ కే నరేందర్, స్నేహిత్, మహేష్, సాంబయ్య, నాగరాజు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అస్ఘర్ అలీపై హత్యాయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు

*రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 28 ( క్రైమ్ )*

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ప్రయివేట్ ఉపాధ్యాయుడు అజ్గర్ అలీ పై ఆలంగిరి మసీదులో మంగళవారం హత్యాయత్నం జరిగింది .ఇమామ్ తో కలిసి అసర్ నమాజ్ చదువుతున్న అస్గర్ అలీపై అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ సైతాన్ భావజాలం ఉన్న గౌస్ ఖాన్ ఇనపరాడుతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టాడు. తలకు బలమైన గాయలయ్యాయి, మూడు చోట్ల 12 కుట్లు పడగ , రెండు చేతులు విరిగాయి,రెండు కాళ్లకు తీవ్రమైన గాయాలయ్యాయి. ప్రస్తుతం ఎంజిఎం ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు . 48 గంటల వరకు ఏమి చెప్పలేమని వైద్యులు చెప్పారు. ఆలంగిరి మజీద్ నిర్వహణ విషయంలో ఏర్పడిన చిన్న వివాదంను మనసులో పెట్టుకొని కక్షపూరితంగా అలీపై దాడి చేశాడు. ఎప్పటిలాగే ఇమాంతో( మొలిసాబ్) కలిసి నమాజు చదువుకుంటున్న అతడిపై వెనుకనుంచి వచ్చి కొట్టడం చూస్తుంటే చంపాలన్న ఉద్దేశమే ఉన్నట్లు అర్థం అవుతుంది. అతడు కొట్టే ఆ దెబ్బలు తాళలేక నమాజ్ ను వదిలి నన్ను కొట్టకు నన్ను కొట్టకు చనిపోతా వద్దు అని ప్రాధేయపడిన వినకుండా నిన్ను చంపడానికే వచ్చాను రా... నువ్వు సచ్చిపోవాలంటూ కొట్టా డటా, హఠాత్తు పరిణామంతో నమాజు చదివిపిస్తున్న ఇమామ్ సైతం నమాజ్ ను అపి ఆపడానికి ప్రయత్నం చేయగా నువ్వు పక్కకు జరుగు అని ఆయనను బెదిరించాడట. అల్లా గ్రహంలోప్రార్ధన లో ఉన్న ఒకరిపై దాడి చెయ్యడం సంఘటనలను అల్లా క్షమించడు కూడా. అస్గర్ అలీ దెబ్బలు తాళలేక రక్తం మడుగులో స్పృహ తప్పి పడిపోయాక ఇక చచ్చిండని వదిలిపెట్టి నేరుగా రామన్నగూడెంలో జరుగుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నన్ను ఎవడు ఏమి చేయడని సన్నిహితులకు ఫోన్ చేసి చెప్పుకున్నాడటా. ఎంత దౌర్జన్యం ...ఇమామ్ తో కలిసి నమాజ్ లో ఉన్న వ్యక్తిపై పాశవీకంగా దాడి చేయడం మనం పుస్తకాల్లో చదివామే తప్ప



ఎక్కడ ఇలాంటి సంఘటనలు మన కళ్ళ ముందు గతంలో ఎప్పుడూ జరగలేదు.అయితే గౌస్ ఖాన్ తో పాటు మరో నలుగురు గత కొన్ని రోజులుగా అస్గర్ అలీ ని బెదిరించినప్పుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత బురహాన్ పల్లి సర్పంచ్ దేవేందర్ హత్య జరిగినప్పుడు గౌస్ ఖాన్ అస్గర్ అలీని నిన్ను కూడా అలాగే చంపుతానని బెదిరించగా అతడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికార పార్టీ నాయకుడని పోలీసులు అతడిపై చర్యలు తీసుకోలేదు. అంతకుముందు ఒకసారి మసీదులో నమాజ్ చదువుకుంటున్న అస్గర్ అలీని బయటికి రాకుండా బేడం పెట్టి ఆ నలుగురు బెదిరించారు. 100కు కాల్ చేయగా పోలీసులు వచ్చి బేడం తీసి అస్గర్ అలీని బయటికి తీసుకువచ్చారు. అయినా గౌస్ ఖాన్ ఆ నలుగురిపై పోలీసులకు పిర్యాదు చేసిన శృతి మెత్తగా వార్నింగ్ ఇచ్చి పంపించేశారే తప్ప గట్టిగా చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి దాడి చేసిన గౌస్ ఖాన్ తో పాటు ఆ నలుగురిని అరెస్ట్ చేసి బాధితుడికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.. 26 11 2024 తేదీ నాడు అలంగీర్ మజీద్ లో ప్రార్థన చేస్తుండగా, ఎండి అస్ఘర్ అలీ పై వెనక నుండి వచ్చి ఇనుపరాడుతో దాడి చేసిన వ్యక్తి తల వెనుక భాగంలో కొట్టి రెండు చేతులు విరగొట్టి హత్య ప్రయత్నం చేసిన వ్యక్తి గౌస్ ఖాన్ అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగింది. స్థానిక ఎస్సై గారు తెలియజేశారు.

## ప్రశ్నించే తత్వం పాఠశాల స్థాయి నుండే పెంపొందించుకోవాలి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) నవంబర్ 28:*

విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య రాములు అధ్యక్షతన జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు గురువారం నాడు ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల లోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ లయన్ రాజిరెడ్డి ఈ సంబరాలను ప్రారంభిస్తూ వరంగల్ త్రినగరికి నిట్ వరంగల్ తలమానికం ! అందులో పని చేసే ఆచార్యుల ద్వారా పాఠశాల స్థాయి నుండే పరిశోధన చేసే బీజాలు పడేలా విద్యార్థులు అంది వచ్చే అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. శాస్త్రవేత్తలతో ముఖాముఖిలో భాగంగా నిట్ ఆచార్యులు ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు మనది శాస్త్ర సాంకేతిక రంగాల యుగం హేతువుతో ఆలోచించి సైన్స్ పద్ధతిలో జీవించినప్పుడే అద్భుతాలు సృష్టించగలం అన్నారు. ఆచార్య రాములు మాట్లాడుతు డార్విన్ పరిణామ సిద్ధాంతం సామాజిక అభివృద్ధిలో మూఢనమ్మకాల నిర్మూలనలో ఎలా దోహదపడుతుందో తెలియజేశారు.మరో వక్త నిట్ ఆచార్యులు రవికుమార్ మాట్లాడుతు క్రీడలు మానసిక ప్రశాంతతకు, జట్టు భావనను పెంపొందించి రోజువారి సమస్యల పరిష్కారానికి ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమలో 14 మండలాల నుండి 143 విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు మీడియం పాఠశాలల విభాగంలో ఫాతిమా బాలికొన్నత పాఠశాల కాజీపేట, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచర, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బాయ్స్ ) మడికొండ,కాజీపేట మండలం; ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లు ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు అదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి రామంచ బిక్షపతి సంధానకర్తగా వ్యవహరించగా, ధర్మ ప్రకాష్, కుమారస్వామి, దయాకర్, వేణులు క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు.జన విజ్ఞాన వేదిక నాయకులు ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్, కుమారస్వామి, అశోక్, బి.బిక్షపతి, వందన లు మరియు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు , విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## హనుమకొండ డిపో నుండి పంచారామానికి బయలుదేరిన సూపర్ లగ్జరీ బస్సు

*నవంబర్ 28, ప్రభాతవార్త బాలసముద్రం*

:గురువారం సాయంత్రం 6 గంటలకు పంచరామానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరిందని హనుమకొండ డిపో మేనేజర్ శ్రీ ధరమ్ సింగ్ ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ బస్సు శుక్రవారం ఉదయం అమరావతి చేరుకొని అక్కడనుండి భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట తదితర ప్రాంతాల్లో ఒకేరోజు ఐదు శైవ పుణ్యక్షేత్రాలను దర్శించుకుని తిరిగి శుక్రవారం రాత్రి బయలుదేరి శనివారం ఉదయం హనుమకొండకు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ బస్సు ప్రారంభోత్సవానికి వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను హాజరై కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. బస్సులోని ప్రయాణికులందరినీ రీజినల్ మేనేజర్ డి విజయభాను కలిసి బస్సులో వసతుల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా ఇబ్బంది అయితే వెంటనే తనకు తెలియజేయాలని అలాగే ఆర్టీసీ బస్సులను




అందరూ ఆదరించాలని ప్రణికులందరికీ నమస్కరిస్తూ అందరూ క్షేమంగా వెళ్లి రండిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్, హనుమకొండ డిపో మేనేజర్ శ్రీధర్ సింగ్, వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, హనుమకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి నాజియా బేగం, ఎం ఎఫ్ చంద్రశేఖర్, కంట్రోలర్స్ గౌస్ పాషా, పబ్బాల వెంకటేశ్వర్లు మరియు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదగిరి గుట్ట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బూడిద జానీ మాదిగ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గానికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హజరైన జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నిర్వహించగా, ఆగస్టు 1తారీకు నాడు సుప్రీం కోర్టు ఏ రాష్ట్రానికి ఆ రాష్టం వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పును ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిదంగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసుకొని వారిని సన్మానం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట 3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ మాది గ,బూడిద నాగరాజు మాదిగ గారు పాల్గొన్నారు.